నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 04, జనవరి 2023 16 పేజీలు






2లో...

## వైద్య రంగంలో తెలంగాణకు కేంద్రం మొండి చెయ్యి

### మంత్రి హరీష్‌రావు

### చౌటుప్పల్‌లో డయాసిస్ సెంటర్ ప్రారంభం



# పోటీ పరీక్షలకు సమాయత్తం

### నోటిఫికేషన్‌ల జారీతో ప్రిపరేషన్‌లో నిమగ్నమైన నిరుద్యోగులు

### కోచింగ్ సెంటర్ల బాట పట్టిన యువత

నడిగూడెం, ప్రభాతవార్త : ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్స్ జారీ చేయడంతో నిరుద్యోగ యువతీ యువకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొక్కటిగా నోటిఫికేషన్స్ ఇస్తుండడంతో నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. కొంత కాలంగా ప్రైవేట్, పార్ట్‌టైం ఉద్యోగాలు చేస్తున్న వారంతా దరఖాస్తులు చేయడం, ప్రిపేరవడంలో నిమగ్నమయ్యారు. అవకాశాలు ఉన్న వారు కోచింగ్‌లకు వెళ్తుండగా మరి కొందరు పోటీ పరీక్షల మెటీరియల్‌ను సమకూర్చుకుని ఇళ్ల వద్దనే ప్రిపేర్ అవుతున్నారు.

కోచింగ్ సెంటర్లలో చేరేందుకు ఆర్థిక స్థోమత లేని నిరుద్యోగులు ఇళ్లకే పరిమితమై పోటీ పరీక్షల్లో ప్రతిభను చాటుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ఎంతో మంది కోచింగ్ సెంటర్ల బాట పట్టారు. కొందరు హైద్రాబాద్ వెళ్లగా మరి కొ ందరు ఆయా గ్రామాల నుండి జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో కోచింగ్ సెంటర్లలో చేరి పోటీ పరీక్షలకు సమాయాత్తమవుతున్నారు. రాష్ట్రంలో ప్రతి ఏటా గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసే వారి సంఖ్య వేల సంఖ్యలో ఉంది.

2 లో..



### చేతులు దులుపుకున్న అధికారులు

### ముందుకు సాగని దేవాదుల కాల్వ నిర్మాణం

# చేతికందని పరిహారం

గుండాల, ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దేవాదుల కాల్వ నిర్మాణం తవ్వకంలో భూములు కల్పోయిన రైతులకు పరిహారం చెల్లించకుండానే అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. ఫలితంగా అనేక గ్రామాల్లో కాల్వ నిర్మాణ పనులు ముందుకు సాగక పిచ్చి చెట్లు అల్లుకుపోతున్నాయి. వాస్తవంగా ప్రభుత్వం ప్రతీ ఎకరాకు సాగునీరు అందించాలనే బృహత్తర లక్ష్యంలో నవాబుపేట రిజర్వాయర్ పనులకు శ్రీకారం చుట్టింది. వాస్తవంగా ఈ కాల్వ నిర్మాణం పూర్తయితే సుమారుగా 53,400 ఎకరాల ఆయకట్టు వినియోగంలోకి వస్తుందని అధికారులు అంచనా వేశారు. ఇందులో ప్రధానంగా గుండాల మండలంలోని వ్యవసాయ రైతాంగానికి ఎంతో ప్రయోజనం కలిగే అవకాశాలు ఉన్నాయి.

కాల్వ నిర్మాణంలో గుండాల మండలంలో 573.07 ఎకరాలు, ఆత్మకూర్(ఎం), మండలంలో 35.05, మోత్కూర్ మండలంలో 43.29 ఎకరాల భూములు దేవాదుల ప్రాజెక్టు కింద తవ్వకాలు జరిపే కాల్వ నిర్మాణంలో భూములు కోల్పోవాల్సి ఉందని అధికారులు తయారు చేసిన గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రాజెక్టు నిర్మాణం పనులు శరవేగంతో ముందుకు కదిలినా గుండాల మండలంలో మాత్రం దేవాదుల ప్రాజెక్టు కాల్వ తవ్వకంలో భూములు కోల్పోయిన అనేక మంది రైతులకు ఏండ్లు గడిచిపోతున్నా పరిహారం

2 లో..

## మట్టంపల్లిలో ఆక్రమిత ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలి

### మున్సిపాలిటీపై కేసీఆర్ రివ్యూ చేయాలి

### మంత్రి కేటీఆర్‌కు ఎంపీ ఉత్తమ్ బహిరంగ లేఖ



16లో...




2లో...

# గాడి తప్పిన గ్రామ పాలన

- సమయపాలన పాటించని అధికారులు
- పర్యవేక్షణ పేరుతో కాలయాపన
- ఉదయం డిఎస్ఆర్ వేయని కార్యదర్శులు
- కార్యదర్శుల విధులు సగం నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు
- ప్రజా సమస్యలు గాలికొదిలేసిన అధికారులు
- సర్పంచ్‌ల చెప్పుచేతల్లో కార్యదర్శులు
- మండల అధికారుల ఆదేశాలను లెక్కచేయని కార్యదర్శులు
- చెత్తతరలింపు ట్రాక్టర్‌ను గాలికి వదిలేసిన వైనం
- డీజిల్‌కు డబ్బులు ఇవ్వని సర్పంచ్‌లు

అనంతగిరి, ప్రభాతవార్త

2014లో తెలంగాణ ఆవిర్భావం జరిగిన తరువాత టిఆర్ఎప్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బంగారు తెలంగాణ సాధించే దిశగా అడుగులు వేసి పల్లె ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చింది. ఈ క్రమంలోనే గతంలో ఉన్న 10 జిల్లాలను 33 జిల్లాలుగా, జిల్లాల్లో ఉన్న మండలాలను 594కు పెంచుతూ నిర్ణయం తీసుకుని ప్రజలకు ప్రభుత్వాన్ని దగ్గర చేసే పనిని చేపట్టింది. దీనిలో భాగంగానే మండలాల విభజనలో నడిగూడెం మండలం నుండి ఆరు గ్రామాలను, కోదాడ మండలంలోని 13 గ్రామాలను కలిపి అనంతగిరిని నూతన మండలంగా ఏర్పాటు చేశారు. కోదాడ పట్టణానికి కూతవేటు

# పోటీ పరీక్షలకు సమాయాత్తం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు, యూనివర్సిటీలలో కష్టపడి చదువుతూ డిగ్రీలు పొందుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు లేక ప్రైవేట్ రంగంలో పనిచేయాలంటే ఇబ్బందులు పడుతున్న సంగతి తెలిసిందే. ఏదో ఒక పని చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఉద్యోగ అవకాశాలు దొరకక ఉపాధి అవకాశాలతోనే సరిపెట్టుకుంటున్నారు. ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న వారు చాలీచాలని వేతనాలతో కుటుంబాలు గడవక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో పర్మినెంట్ ఉద్యోగాలు ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రైవేట్ ఉద్యోగాలను వదులుకుని కొందరు, సెలవులు పెట్టుకుని మరికొందరు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వ రంగంలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు సైతం పోటీ పరీక్షలు రాసి ప్రభుత్వ ఉద్యోగాలు పొందేందుకు సమాయాత్తం అయ్యారు. సెలవులు కూడా పెట్టుకుంటున్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీస్ క్రమబద్ధీకరణ అవుతుందో లేదో అనే సందేహంతో ముందు జాగ్రత్త చర్యగా పోటీ పరీక్షలు రాయాలని నిర్ణయించుకున్నారు. ఎలాగైనా ప్రతిభను చాటుకుని ప్రభుత్వ ఉద్యోగాలు పొందేందుకు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. అప్పు తెచ్చి అయినా సరే కోచింగ్‌కు వెళ్లి పోటీ పరీక్షల్లో మెరిట్ సాధించాలనే దృఢ నిశ్చయంతో కొందరు నిరుద్యోగులు ముందుకు సాగుతున్నారు. కొంత కాలంగా ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్‌లు జారీ చేయకుండా కాలయాపన చేసింది. నిరుద్యోగులు, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఎన్నో ఆందోళనలు చేపట్టారు. త్వరలో ఎన్నికలు రానున్న నేపథ్యంలో ప్రభుత్వం కూడా ముందు చూపుతో నిరుద్యోగ సమస్య తీర్చాలనే ఉద్దేశ్యంతో కొన్ని నోటిఫికేషన్లు కూడా జారీ చేసింది. నిరుద్యోగులు ధరఖాస్తులు చేస్తున్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం వివిధ శాఖల్లో ఉద్యోగాల భర్తీకి గాను రాష్ట్ర వ్యాప్తంగా 42,293 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేసింది. 2022 మార్చిలో ముఖ్యమంత్రి కెసిఆర్ 80 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కొలువుల భర్తీకి నోటిఫికేషన్లు ఒక్కొక్కటిగా జారీ చేస్తున్నారు. పోలీస్ నియామకాలు, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్, మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఏడాదిలో పోటీ పరీక్షలు నిర్వహించి నియామకాలను చేపట్టనున్నారు. తెలంగాణ గురుకుల విద్యా సంస్థల నియామకాల బోర్డు సైతం వివిధ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో 12 వేల వరకు పోస్టులను భర్తీ చేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తుంది. వారం, పది రోజుల్లో నోటిఫికేషన్లు కూడా జారీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతే కాకుండా టిఎస్‌పిఎస్‌సి లెక్చరర్లు, ఎఎంవిఐ, లైబ్రేరియన్, అకౌంటెంట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేసింది. పురపాలక పట్టణాభివృద్ధిశాఖ, ఇంటర్ విద్య కళాశాల విద్యావిభాగం పరిధుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను నింపేందుకు నోటిఫికేషన్లు జారీ చేసింది. శాఖల వారీగా ఖాళీ పోస్టుల వివరాలను ఆయా శాఖల వెబ్‌సైట్‌లో ఉంచారు. దీంతో నిరుద్యోగులంతా ఒక్కసారిగా ప్రిపరేషన్‌కు సిద్ధమవుతున్నారు. వచ్చిన అవకాశాన్ని చేజార్చుకోకుండా జీవితంలో స్థిరపడాలనే ఉద్దేశ్యంతో ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగాన్ని సంపాదించాలనే లక్ష్యంతో పోటీ పరీక్షలకు సిద్ధం కావడంలో భాగంగా పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు.

# చేతికందని పరిహారం

(మొదటి పేజీ తరువాయి..)

అందడంలేదు. వాస్తవంగా జిఒ 120 కింద 324.36 ఎకరాలు, జిఒ 123 కింద 91.02 ఎకరాలకు పరిహారం చెల్లించారు. మరో 128.16 ఎకరాలకు ప్రభుత్వం నుండి పరిహారం అందాల్సి ఉంది. ఇందులో ప్రధానంగా గుండాల మండలంలోనే 92.34 ఎకరాల పరిహారం రైతులకు అందాల్సి ఉంది. అందాల్సిన పరిహారం ఏండ్లు గడిచిపోతునా న్న అందకపోతుండడంతో భూములు కోల్పోతున్న రైతులు తమ భూముల నుండి కాల్వల నిర్మాణాలు చేపట్టకుండా అడ్డుకున్నారు. ఫలితంగా గుండాల మండలంలోని కొన్ని గ్రామాల్లో ప్రధాన కాల్వలు అసంపూర్తిగా ఆగిపోయాయి. ఫలితంగా సాగునీరు రిజర్వాయర్ నుండి విడుదల చేసినా అటు పంటపొలాలకు, ఇటు చిన్ననీటి వనరులో నీళ్లు నింపేందుకు ఎటువంటి అవకాశం లేకపోవడంతో వచ్చిన నీరు వచ్చినట్లు వృదాగా అటవీ ప్రాంతం ప్రవహించింది. కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా శ్రీరాం చుట్టిన రిజర్వాయర్ కాల్వలు పరిహారం చెల్లించకుండా అధికారులు అసంపూర్తిగా వదిలేసి చేతులు దులుపు కోవడంతో వ్యవసాయ రైతాంగం తీవ్ర అసంతృప్తి వ్యస్తం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని ఈ ప్రాంతంలోని వ్యవసాయ రైతాంగానికి చెందిన ప్రతీ ఎకరాకు సాగునీటి వనరులు రప్పించేందుకు సకాలంలో కాల్వ నిర్మాణం పనులు పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు, మర్గదర్శకాలు జారీ చేయించినా సంబంధిత అధికారులు అసంపూర్తిగా ఆగిపోయిన కాల్వల నిర్మాణ పనులను ముందుకు సాగడానికి చొరవచూపడంలేదని సర్వత్రా విమర్శలు వెల్లువెతుతున్నాయి. కొండంత లక్ష్యంతో శ్రీకారం చుట్టిన ప్రాజెక్టు రిజర్వాయర్ కాల్వలను సకాలంలో పూర్తిచేసి రైతులకు ఏ మేరకు పరిహారం చెల్లించి నిర్దేశించిన లక్ష్యాని న్న నెరవేర్చేందుకు ఎలా అధికారులు ముందుకు కదులుతారో వేచి చూడాల్సిందే.

# వైద్య రంగంలో తెలంగాణకు మొండి చెయ్యి

చౌటుప్పల్, జనవరి 3 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసిఆర్ నాయకత్వంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న 3 డయాలసిస్ సెంటర్లను ఇప్పుడు 102 కేంద్రాలను ఏర్పాటు చేశామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. చౌటుప్పల్‌లోని సిహెచ్‌సిలో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్‌ను జిల్లా మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి ఆయన ప్రాంరబించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ మునుగోడు నియోజవకర్గ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు 5 పడకల డయాలసిస్ కేద్రాన్ని చౌటుప్పల్‌లో ఏర్పాటు చేసి నేడు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. డయాలసిస్ సెంటర్ పనితీరులో దేశంలో మార్గదర్శకంగా నిలబడ్డామని, రక్తాన్ని శుద్ది చేసి చికిత్సలో తమిళనాడు సిఎం స్టాలిన్ ఇటీవల తెలంగాణ పర్యటకు వచ్చి ప్రభుత్వం కిడ్నీ వ్యాధి గ్రస్తులకు ఇస్తున్న చికిత్సను చూసి తెలంగాణ తరహాలోనే తమిళనాడులో డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఉన్న కిడ్నీ వ్యాధి గ్రస్తులకు బస్ పాసులు, ఆసరా పెన్షన్లు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ఇస్తున్న ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కిందన్నారు. ఏడాదికి ఒక్క డయాలసిస్ సెంటర్ నిర్వాహణ కోసం రూ.వంద కోట్ల ఖర్చు చేస్తున్నామన్నారు. డయాలసిస్ సెంటర్లు కిడ్నీ వ్యాధి గ్రస్తులకు దేవుడు ఇచ్చిన వరం లాంటిదన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని పలు వార్డులను సందర్శించి పరిశీలించారు. క్యాన్సర్ పేషెంట్ల కోసం పాలియేటీవ్ కేంద్రాన్ని కూడా చౌటుప్పల్‌లో ఏర్పాటు చేయడం జరిగిందని, క్యాన్సర్ వ్యాధి గ్రస్తులకు వారి వెంట ఉండే అటెండెంట్‌కు మంచి భోజన సౌకర్యం అందిస్తూ, అవసాన దశలో మంచి వైద్యం అందించే ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. సిఎం కేసిఆర్ ఇచ్చిన మాట ప్రకారం మునుగోడుకు 100 పడకల ఆస్పత్రిని మంజూరు చేసుకుని ప్రారంభి ంచుకోబోతున్నామన్నారు. కేంద్ర ప్రబుత్వం దేవంలో 157 మెడికల్ కళాశాలను మంజూరు చేస్తూ మన రాష్ట్రానికి ఒక్కటి కూడా మంజూరు చేయకుండా మొండి చెయ్యి చూపిందన్నారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాలకు మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసిన ఘనత సిఎం కేసిఆర్‌దేనన్నారు. మెడికల్, పీజి సీట్లను పెంచి ఎంబిబిఎస్ విద్యార్ధులు విదేశాలకు వెళ్లకుండా తెలంగాణలోనే ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. నర్సింగ్, పారామెడికల్ కాలేజిల్లో ఉద్యోగ కోర్సులు ఏర్పాటు చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వం బీబీనగర్‌లో ఎయిమ్స్ ఆసప్ర త్రి ఇస్తామంటే రూ.5 కోట్ల విలువచేసే భూమి ఇచ్చామన్నారు. కానీ అక్కడ ఎంబిబిఎస్ చదువకుంటున్న విద్యార్ధులకు కేంద్ర ప్రభుత్వం కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. కేంద్ర మంత్రులు ఒక్క సారి బీబీనగర్‌కు వచ్చి అక్కడి దుస్థితిని చూడాలన్నారు. ఎయిమ్స్‌లో కనీస సౌకర్యాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎయిమ్స్‌లో వైద్య సేవలు అందించడం లేదని, అక్కడ ఏర్పాటు చేసిన యంత్రాలు అలంకార ప్రాయంగా నిలిచాయన్నారు. ఒక్క ఏడాదిలోనే తెలంగాణలో 8 మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. వచ్చే ఏడాదిలో మరో 8 మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసుకోబోతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఎంబిబిఎస్ సీట్లలో మొదటి స్థానంలో పిజి సీట్లల్లో రెండో స్థానంలో నిలిచామన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రుల మౌళిక సదుపాయాల సంస్థ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, అదనపు కలెక్టర్ దీపక తివారీ, డిఎంహెచ్ఓ మల్లికార్జున్‌రావు, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డా॥అజయ్, జిల్లా ఏరియా ఆస్పత్రి సూపరిండెంట్ డా॥చిన్నా నాయక్, ఎసిపి ఉదయ్‌రెడ్డి, సిఐ మల్లికార్జున్‌రెడ్డి, తహశీల్దార్ పల్‌రెడ్డి శ్యామ్‌సుందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, నారాయణపురం ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, చౌటుప్పల్ ఆస్పత్రి సూపరిండెంట్ అలివేలు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులున్నారు.

# గాడి తప్పిన గ్రామపంచాయతీ పాలన

(మొదటి పేజీ తరువాయి..)

దూరంలో ఉన్న అనంతగిరి మండలంలో గ్రామాల పరిపాలనను సక్రమంగా నిర్వహించడంలో విఫలమైనది. పరిపాలనను ప్రజలకు దగ్గరకు తీసుకెళ్లి సుభిక్షం చేయాలనుకున్న ప్రభుత్వ కలలను అడియాశలు చేశారు మండల అధికారులు. మండలంలో అధికారుల నిర్లక్ష్యం, సమయపాలన సరిగా లేకపోవడం వలన గ్రామాలలో ప్రజలు అనేక రకాలైన సమస్యలతో సతమతమవుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం పల్లెలను పచ్చదనంతో నిలపాలని నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కల పెంపకం చేపడితే నాటిన మొక్కలను సంరక్షించే భాద్యతను అధికారులు గాలికి వదిలేశారు. ప్రతి సంవత్సరం నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలను పెంచే కార్యక్రమం క్రింద కోట్ల రూపాయల్లో ధనం వృధా అవుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. పల్లెల అభివృద్ధి జరిగితే దేశాభివృద్ధి జరుగుతుందనే ఉద్దేశ్యంతో ప్రతి గ్రామానికి ట్రాక్టర్, ట్యాంకర్‌లను కేటాయించింది ప్రభుత్వం. చెత్తను డంపింగ్ యార్డుకు తరలించకుండా ట్రాక్టర్‌ను షోకేసులో బొమ్మలా పెట్టుకుని కాలం వెల్లబుచ్చుతున్నారు. అధికారులు ఇదేమిటని ప్రశ్నిస్తే సర్పంచ్‌లు నిధులు కేటాయించడం లేదని చెప్పి చేతులు దులుపుకుంటున్నారు. మండల వ్యాప్తంగా ఏ గ్రామం చూసినా పారిశుద్యం, పరిశుభ్రత లోపించిందని ప్రజలు అధికారులను ప్రశ్నిస్తే పొంతన లేని సమాధానంతో కాలం వెల్లదీస్తున్నారు. గ్రామాభివృద్ధికై పారిశుద్య కార్మికులను నియమిస్తే వారిలో ఒకరు చదువుకున్న వారితో ప్రతి రోజు డిఎస్‌ఆర్‌ను నమోదు చేసు_న్నా మండలంలోని ఎంపీడీవో, ఎంపీవోలు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారు. డంపింగ్ యార్డులో ఎక్కడ కూడా కంపోస్టు ఎరువును తయారు చేసిన దాఖలాలు లేవని వాటి పనితీరును గాడిలో పెట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిసు_న్నారని యువత చర్చించుకుంటున్నారు. ఇక పచ్చదనం విషయంలో ఈజీఎస్ సిబ్బందిపై మండల పరిషత్ అధికారుల పర్యవేక్షణ కరువైందని చర్చించుకుంటున్నారు. వాచర్‌లను ఏర్పాటు చేసి మొక్కలను సక్రమంగా పెంచడంలో విఫలమయ్యారని, నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని అభిప్రాయపడుతున్నారు. ట్రీ గార్డు పేరుతో లక్షలు వృధా అవుతున్న గార్డులకు రక్షణ లేదని మొక్కలకు రక్షణ లేదనే అభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి. వీటన్నింటికి అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం అనే విమర్శలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వం పల్లెల పరిశుభ్రత కొరకు మల్టీపర్పస్ వర్కర్లను నియమించినప్పటికీ వారిపై కూడా పర్యవేక్షణ కరువైందని వారితో కార్యదర్శులు నిర్వహించాల్సిన పనులను కూడా చేయిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ మండల స్థాయి అధికారులు సక్రమంగా క్రింది స్థాయి అధికారులను పని చేయించడం లేదనే విమర్శ సర్వత్రా వినిపిస్తుంది.

# కలెక్టర్‌ను కలిసిన టీయుడబ్ల్యూజే ఐజేయు నాయకులు

## న్యూఇయర్ సందర్బంగా పుష్పగుచ్ఛంతో అభినందనలు

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి

ఖమ్మం కార్పొరేషన్, జనవరి 3, ప్రభాతవార్త :



నూతన సంవత్సరం సందర్బంగా టీయుడ బ్ల్యూజె ఐజేయు జర్నలిస్టు యూనియన్ నాయకులు ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌ను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్ పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీనియర్ జర్నలిస్టు కట్టెకోల రామానారయణ మాట్లాడుతూ.... నూతన సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి సంబంధించి మంచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. టీయుడబ్ల్యుజె ఐజేయు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు సీనియర్ జర్నలిస్టు రవీంద్రశేషు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాసరావు, ఖమ్మం నగర కమిటీ ఖమ్మం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు మైసా పాపారావు, యూనియన్ నగర కమిటీ కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, ఐజేయు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె మొహిద్దీన్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏగినాటి మాదవరావు, ఖమ్మం ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి కూరాకుల గోపి, కోశాధికారి నామ పురుషోత్తం, జిల్లా నాయకులు జనార్దనచారి, మేడి రమేష్, నగర కోశాధికారి రాయల బసవేశ్వరరావు, వీడియోజర్నలిస్టు అసొసియేషన్ అధ్యక్షులు అప్పారావు, జకీర్, విజయ్, ఫోటో జర్నలిస్టులు తాజ్ నోత్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కెటిఆర్ పర్యటన విజయవంతం చేయాలి

## - పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షురాలు శ్రీలతారెడ్డి

నేరేడుచర్లటౌన్ జనవరి 03 ప్రభాతవార్త

రాష్ట్ర మున్సిపల్ శాఖమంత్రి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల రామారావు ఈనెల 6న హుజూర్‌నగర్ నియోజకవర్గ పర్యటనను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి కోరారు. ఆమె మంగళవారం నేరేడుచర్ల బిఆర్ఎస్ పట్టణ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని చిల్లేపల్లి నుండి భారీరా ్యలీగా కెటిఆర్‌కు ఘనస్వాగతం పలికి నేరేడుచర్ల మున్సిపాల్టీలో జరిగే పలు అభివృద్ధి కార ్యక్రమాల శంకుస్థాపనలో, హుజూర్‌నగర్‌లో జరిగే భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి. ఈ సమావేశంలో మున్సిపల్ చైర ్మన్ చందమళ్ల జయబాబు, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, కౌన్సిలర్ తాళ్లూరి సాయి, సయ్యద్ బాషా, గ్రంథాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి పెద సైదులు, పట్టణ మహిళ అధ్యక్షురాలు కట్ట కళావతి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ నన్నెపంగ వెంకటలక్ష్మి,బిఆర్ఎస్ నాయకులు నాగళ్ల శ్రీధర్, వెంకటరెడ్డి, సులువ యాదగిరి, కొమ్మరాజు నరేష్, ఇంజమూరి రాములు,.శ్రీకా ంత్, భరత్,సుందరయ్య, జానీ, నారాయణ, రాజేష్, ఇంజమూరి మల్లయ ్య, కొమ్మరాజు వెంకట్, బక్క రమాదే వి, బుడిగ చంద్రయ ్య, గంట సైదులు తదితరులు పాల్గొనా ్నరు.



# నేరేడుచర్ల ఆర్యవైశ్య మహిళ సంఘం అధ్యక్షురాలిగా వాసంతి

నేరేడుచర్లటౌన్ జనవరి 03 ప్రభాతవార్త





నేరేడుచర్ల పట్టణ ఆర్యవైశ్య మహిళ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రాచకొండ విజయలక్ష్మి, మాజీ రాష్ట్ర అధ్యక్షురాలు రాయపూడి భవాని సమక్షంలో సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ ్యక్షురాలిగా కందిబండ వాసంతి, ప్రధాన కార్యదర్శిగా గరిణె రాధిక, కోశాధికారిగా పొలిశెట్టి సరస్వతిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా ఆర్యవైశ్య మహిళ సంఘం ఉపాధ్యక్షురాలు గెల్లి మహాలక్ష్మి, వనితాక్లబ్ అ ధ్యక్షురాలు వీరవెల్లి శ్రీలత, ప్రధాన కార్యదర్శి వలిశెట్టి సంధ్య, కోశాధికారి ఈగ భాగ్య, ఆర్యవైశ్య మహిళ సంఘం నాయకురాళ్లు గరిణె అనూరాధ, పాల్వాయి అనిత, రాచకొండ స్వాతి, నీలా కల్యాణి, లక్కుమారపు సువర్ణ, పొలిశెట్టి ధనలక్ష్మి, కందిబండ నర ్మద, గరిణె జ్యోతి, చిత్తలూరి సమత, కొత్త పద్మ, కురివెళ సంధ్య, సుజాత,సింగి రికొండ ఇందిర, గెల్లి అనూష, ఒరుగంటి విజయలక్ష్మి, చింత స్వప్న, పొలిశెట్టి ధనలక్ష్మి, విజయలక్ష్మి, నకిరెకంటి అనిత తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన వైద్యాధికారులు

నేరేడుచర్లటౌన్ జనవరి 03 ప్రభాతవార్త



నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యా ధికారులు వున్నా నాగిని, సౌమ్యరెడ్డిలు మంగళ వారం పదవి బాధ్య తలు చేపట్టారు. గతంలో ఇక్కడ వైద్యాధికారిగా పని చేసిన ఎ.నాగయ్య రంగారెడ్డి జిల్లా ఎలిమినేడుకు బదిలీకాగాఆయన స్థానంలో హైద్రాబాద్ నుండి బదిలీపై వచ్చిన వున్నా నాగిని మొదటిసారిగా విధులలో చేరిన సౌమ్యరెడ్డిలు నేడు బాధ్యతలు చేపట్టారు.

# గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

నేరేడుచర్లటౌన్ జనవరి 03 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం పత్తేపురం గ్రామ సమీపంలో నాగార్జునసాగర్ ఎడమ కాలువలో గల్లంతైన సైదులు మృతదేహం మంగళవారం లభ్యమైంది. ఎస్ఐ నవీన్‌కుమార్ వివరాల ప్రకారం ఈ నెల 1న సాగర్ ఎడమకాలువలో ఈతకు వెళ్లగా గల్లంతైన మచ్చ సైదులు మృతదేహం గరిడేపల్లి మండలం పొనుగోడు రిజర్వాయర్‌లో నేడు లభ్యమైనట్లు, మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం హుజూర్‌నగర్ ఆస్పత్రికి తరలించి పోస్ట్‌మార్టమ్ అనంతరం మృతదేహాన్ని మృతుని బంధువులకు అప్పగించినట్లు తెలిపారు.

# సులభ పద్ధతిలో విద్యాబోధన చేసేందుకే టిఎల్ఎం

నడిగూడెం, జనవరి 03 ప్రభాతవార్త



విద్యార్థులకు సులభమైన పద్దతిలో బోధించేందుకు అర్థమయ్యేందుకు టిఎల్ఎం ఉపయోగపడుతుందని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి టిఎల్ఎం మేళాను ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. ఉపా ధ్యాయులకు సృజనాత్మకత ఉన్నప్పుడే విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించవచ్చన్నారు. టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌తో విద్యార్థులు తొందరగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. హాజరు శాతం మెరుగు పరిచేందుకు ఉపయోగపడుతుందన్నారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు నైపుణ్యాలను ప్రదర్శించి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌ను మేళాలో ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంఈవో సలీం షరీఫ్, ప్రధానోపాధ్యాయులు శరత్‌బాబు, శోభన్‌బాబు, నర్సింహరావు, కోటేశ ్వరరావు, రామారావు, గురుస్వామి, గోవర్ధన్, సుజాత, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రధానోపాధ్యాయులకు సన్మానం

నేరేడుచర్లటౌన్ జనవరి 03 ప్రభాతవార్త



నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయిలో జరిగే బోధన, అభ్యాసన పరికరముల మేళాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాల ప్రధానోపాధ్యాయులకు నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర ్యంలో సన్మానపత్రం, జ్ఞాపికతో సన్మానించారు. మండలస్థాయి పిఎల్ఎం మేళా కార్యక్రమంలో 32 ప్రాథమిక పాఠశాలలు 4 పాఠశాలలు ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుచుకోగా, ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. బహుమతులు సాధించి న ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను మండల విద్యాధికారి చత్రునాయక్ అభినందించారు. ఈ కార్యక్రమ ంలో నోడల్ అధికారి సైదానాయక్, ప్రధానోపాధ్యాయులు వై.శ్రీనివాస్, పరమేశ్వర్, రాఘవరెడ్డి, లయన్స్‌క్లబ్ అ ధ్యక్షులు ఎడవెల్లి సత్య నారాయనరెడ్డి, కార ్యదర్శి చల్లా ప్రభాకర్‌రెడ్డి, ఎంజెఎఫ్ కట్ట శ్రీనివాసరెడ్డి, వివిధ పాఠశా లల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొనా ్నరు.

# ఘనంగా బోధన ఉపకరణాల మేళా

మేళ్ళచెరువు జనవరి 03 ప్రభాతవార్త



స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో మంగళవారం మండల విద్యా ్యశాఖ ఆధ్వర్యంలో బోధన ఉపకరణాల మేళా అత ్యంత ఘనంగా కన్నులపండువగా సాగింది. ఈ బోధనా ఉపకరణాల గురించి ప్రజా ప్రతినిధులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వివరించారు. ఈ కార ్యక్రమంలో ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, మండల విద్యా ధికారి భూక ్య సైదానాయక్, నారపురెడ్డి, ఉపేందర్, మధుతోపాటు మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోధ్యా యులు, ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

# వైభవంగా గోదాదేవి అర్చనలు, అభిషేకములు

మేళ్ళచెరువు జనవరి 03 ప్రభాతవార్త



స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో మ ంగళవారం ధనుర్మాస ఉత్స వ కార్యక్రమాలలో భాగంగా గోదాదేవి అమ్మవారికి సహస్రనామాలతో అర్చనలు, పంచామృతాభిషేకములు, సప్తహారతులు, ఆంజనేయ స్వామివారికి తమలపాకులతో అర్చనలు, హనుమాచాలీసా పారా యణములు, గుడిసేవలు అత ్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో నరగిరినాధుని నర్సి ంహాచారు ్యలు, నల్లూరి తరుణాచార్యులు, సుదర్శన ం ప్రసాదాచార్యులు, పెద్ద సంఖ్య లో భక్తులు పాల్గొనా ్నరు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

నూతనకల్, జనవరి 03, ప్రభాతవార్త:

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్‌పి తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు చింతమల్ల చింతయ్య నూతనకల్ మండల అధ్యక్షులు పాల్వాయి జగదీష్ మాట్లాడుతూ సావిత్రిబాయి చేసిన సేవలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అనంతరం ప్రైమరీ స్కూల్లో పిల్లలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలేష్ ఉపేందర్, సైదులు, గోవర్ధన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు



# నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న సంఘమిత్ర సంపత్

ఆలేరుటౌన్, జనవరి 03, ప్రభాతవార్త:



నిరుపేద కుటుంబానికి సంఘమిత్ర సేవాసమితి ఆధ్వర్యంలో ఆలేరు పట్టణానికి చెందిన టైలర్ ఎండి ఖలీల్‌కు సేవాసమితి అధ్యక్షులు బోట్ల సంపత్ మంగళవారం రోజు కుట్టు మిషన్ అందజేశారు. అనంతరం సంపత్ మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితి క్షీణించి సొంత కుట్టు మిషన్ లేక ఇబ్బంది పడుతుండడం గమనించి 22 వేల విలువ చేసే జాక్ కుట్టు మిషన్ విరాళంగా ఇచ్చామని తెలిపారు. కష్టపడే వారికి వారి సంస్థ ఎల్లప్పుడూ తోడు ఉంటుందని తెలిపారు.

## ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి

*మునగాల, జనవరి 03 ప్రభాతవార్త*



జనవేదిక ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే 192వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు వేదిక సభ్యులు మాట్లాడుతూ దేశ మహిళలకు స్ఫూర్తి ప్రధాత సావిత్రిభాయి పూలే అన్నారు. మహిళలు, బాలికల చదువు కోసం ఆమె తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. 52 పాఠశాలలు ప్రారంభించి విద్యాభివృద్ధికి కృషి చేసిందని, మానవ హక్కులు, విద్యాభివృద్ధికి కృషి చేసింది. సామాజిక సమస్యలపై స్త్రీలను చైతన్యపర్చడానికి ఆమె ఎంతగానో కృషి చేశారన్నారు. ఆమె ఆశయాలను నేటి యువతరం సాధించాలన్నారు. ఈ సందర ్భంగా పలువురు మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీతారాం, శర్మ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా జనవిజ్ఞన వేదిక ఆధ్వర్యంలో సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సలీం షరీఫ్, ఎస్ఐ లోకేష్, నోడల్ అధికారి సీతారామరాజు, జెవివి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ డిఎలు విడుదల చేయాలి

*మునగాల, జనవరి 03 ప్రభాతవార్త*

పెండింగ్‌లో ఉన్న మూడు డిఎలను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పొనుగోటి కోటయ్య ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా ప్రతి ఆరు నెలలకొకసారి ప్రభుత్వాలు డిఎ ప్రకటిస్తూ ఉంటాయి. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే మూడు డిఎలు ప్రకటించింది. 2023 జనవరి కూడా ప్రకటించే సమయం వచ్చేసింది. రాష్ట్ర ప్రభుత్వం మూడు డిఎలు ప్రకటించకుండా పెండింగ్‌లో ఉంచడం విచారకరమన్నారు. 2021 జూలై డిఎ, 2022 జనవరి డిఎ, 2022 జూలై డిఎ ప్రటకించాల్సి ఉండగా 2023 జనవరి డిఎ కూడా ప్రకటించాల్సి న సమయం దగ్గరకు వచ్చిన తరుణంలో కూడా పెండింగ్ డిఎలను ఇంకా ప్రకటించకపోవడం చాలా భాదాకరమన్నారు. ప్రభుత్వం పెండింగ్ డిఎలు ఎప్పుడు ప్రకటిస్తుందా అని ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్నారన్నారు.

## శబరిమలలో అయ్యప్ప భక్తులకు అన్నదానం

*కోదాడ రూరల్, జనవరి 03 ప్రభాతవార్త*



కోదాడ పట్టణానికి చెందిన అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షుడు అర్వపల్లి సత్యనారాయణ, ఆర్గనైజర్ జగిని ప్రసాద్ 18వ పడి సందర్భరంగా శబరిమల అయ్యప్పస్వామి సన్నిధానంలో నడకదారి నుండి వెళ్లు అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి సుమారు 10 వేల మందికి పైగా అయ్యప్ప సా ్వములకు అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు. అయ్యప్ప నామస్మరణతో తాము అనేక సంవత్స రాలుగా హిందూ ధర్మపరిరక్షణ కోసం, సమాజ శ్రేయస్సు కోసం ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీమ్ లీడర్ యశ్వంత్ స్వామి, భోనగిరి శ్రీను, వినయ్, సాయి మణికంఠ, చక్రి తదితరులు పాల్గొన్నారు.

## తాగి వాహనం నడిపిన ఇద్దరికి జైలు శిక్ష

*నల్లగొండ టౌన్, జనవరి 03 ప్రభాతవార్త*

గత నెల 31వ తేదీన నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఎనిమిది మందిని మంగళవారం న్యాయస్థానంలో హాజరుపర్చగా నల్లగొండ రామగిరికి చెందిన ఎం. లక్ష్మీనారాయణ, కోదాడకు చెందిన శ్రీనివాసరావులకు ఒక్కరోజు చొప్పున జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ. 2 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి కె. శంకరయ్య తీర్పు వెల్లడించినట్లు టూ టౌన్ ఎస్ఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. మిగిలిన ఆరుగురికి ఒక్కొక్కరికి రూ. 2 వేల చొప్పున జరిమానా విధించినట్లు తెలిపారు.

# ఆకట్టుకున్న టిఎల్ఎం మేళాలు

### జిల్లాలో II మండలాల్లో ప్రారంభం

*నడిగూడెం, జనవరి 03 ప్రభాతవార్త*



తరగతి గదిలో బొమ్మలు చూపించి విద్యాభోదన చేసేందుకు గాను మండల స్థాయిలో టిఎల్ఎం మేళాలు మ ంగళవారం ప్రారంభం అయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజుల పాటు నిర్వహించే ఈ మేళాలు నేటితో ముగియనున్నాయి. మంగళవారం సూర్యాపేట జిల్లాలోని నడిగూడెం, చిలుకూరు, మునగాల, మేళ్లచెరువు, నూతనకల్, తుంగతుర్తి, నాగారం, మోతె, చివ్వెంల, నేరేడుచర్ల, గరిడేపల్లి మండలాల్లో నిర్వహించిన మండల స్థాయి టిఎల్ఎం మేళాలు ఆకట్టుకున్నాయి. తొలి మెట్టులో భాగంగా ముందుగా నోడల్ టీమ్‌లు ప్రాథమిక పాఠశాలలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. చదవడం, రాయడంలో సామర్థ్యాలను తెలుసుకున్నారు. విద్యార్థుల్లో కొంత మేరకు సామర్థ్యాలు మెరుగుపడడంతో విద్యాశాఖ అధికారులు మరో అడుగు ముందుకేసి టిఎల్ఎం మేళాలను చేపట్టారు. ఒక్కొక్క పాఠశాల నుండి 2-4 వరకు టిఎల్ఎంలు తీసుకువచ్చి మే ళాలో ప్రద ర్శించారు. బొమ్మలతో భోదిస్తే విద్యా ర్థులు సులభంగా అర్థం చేసుకోవచ్చనే ఉద్దేశ్యంతో ఈ విధానానికి విద్యాశాఖ ప్రారంభించింది. కృత్యాధార భోదనే ఉత్తమ మార్గమని గుర్తించింది. భోదనా పరికరాలను విద్యార్థులకు చూపిస్తూ భోదిస్తే ఆకర్షణీయంగా ఉంటుందని భావించి మండలాల్లో ఈ కార్యక్రమాలు చేపట్టారు. సూర్యాపేట జిల్లాలో మొదటగా 11 మండలాల్లో నిర్వహించిన టిఎల్ఎం మేళాలు ప్రదర్శించిన భోదనా పరి కరాలు ఆక ట్టుకున్నాయి. ఎంతో ఆకర్షణీయంగా ఉండడంతో ఆయా మండల కేంద్రాల్లోని వివిధ పాఠశాలల విద్యార్థులు మేళాలను తిల కించారు. తెలియని విష యాలను అక్కడ ఉన్న ఉపా ధ్యాయులను అడిగి తెలుసు కున్నారు. కొన్ని చోట్ల ప్రజా ప్రతినిధులు, మరికొన్ని చోట్ల విద్యాశాఖ అధికారులు మేళాలను ప్రారంభించారు. పలు సూచ నలిచ్చారు. జిల్లా విద్యాశాఖ అధి కారులు, మండల విద్యాశాఖ అధికారులు మేళాలను తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. దీంతో అభ్యసన వేగవంతం కావడంతో పాటు భోదనకు తక్కువ సమయం తీసుకునే అవకాశం ఉంటుంది. ఇక ముందు ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంచేందుకు సులభ రీతిలో భోదన అర్థమయ్యేందుకు కృత్యాధార భోదననే కొనసాగించనున్నట్లు ఈ మేళాల ద్వారా అర్థమవుతుంది.

# సావిత్రిబాయి పూలే జీవితం నేటి తరానికి ఆదర్శనీయం

*కోదాడ టౌన్, జనవరి 03 ప్రభాతవార్త*



సావిత్రిభాయి పూలే జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని పలువురు పెరిక హాస్టల్ కమిటీ సభ్యులు అన్నారు. మంగళవారం సావిత్రిభాయి పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షుడు లక్సర్ ప్రభాకర్‌వర్మ పిలుపు మేరకు పట్టణంలోని పెరిక హాస్టల్‌లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమాజంలో బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ముఖ్యంగా మహిళల హక్కుల కోసం. స్త్రీ విద్య కోసం విశేష కృషి చేసిన మహనీయురాలని ఆమె సేవలను కొనియాడారు. మహిళలు చదువుకునే హక్కు లేని ఆ రోజుల్లో జ్యోతిరావుపూలే తన భార్య సావిత్రిభాయి పూలేకు చదువు నేర్పించి దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్ది మహిళా పాఠశాలలను స్థాపించిన ఘనత వారిదేనన్నారు. ఈ కార్యక్రమంలో పెరిక హాస్టల్ కమిటీ అధ్యక్షుడు బొలిశెట్టి కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి పత్తిపాక జనార్ధన్, పెరిక సంఘం గౌరవ అధ్యక్షుడు రామినేని శ్రీనివాసరావు, కొక్కు లక్ష్మీనారాయణ, పాయిలి జయరామయ్య, గుండు అనురాధ, తిపిరిశెట్టి సుశీల రాజు, బరపటి కోటేశ్వరరావు, బత్తిని కృష్ణ, బొలిశెట్టి వెంకటేశ్వర్లు, పాయిలి కృష్ణయ్య, రామినేని నాగరాజు, మైలారిశెట్టి కృష్ణయ్య, వనం నాగేశ్వరరావు, కీత శ్రీనివాసరావు, ఎలాశెట్టి పృధ్వీ, ప్రవీణ్, తిపిరిశెట్టి ప్రవీణ్, బుడగం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## రవాణా రంగంలో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

*మునగాల, జనవరి 03 ప్రభాతవార్త*



రవాణా రంగంలో కారి ్మకులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు రాధాకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్టు అనుబంధ సంఘం ఆధ్వర్యంలో రవాణా రంగ కార్మికుల సంఘర్షయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరుగు రవాణా రంగ కార్మికుల సంఘర్షయాత్రకు ట్రాన్స్‌పోర్టు రంగంలో పనిచేస్తున్న కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, రవాణా రంగంలో పనిచేస్తున్న ఆటో, ట్రాక్స్, గూడ్స్ రవాణా, స్కూల్ బస్సుల వంటి వాటిలో పనిచేస్తున్న కార్మికులకు ఉన్నత చదువులు చదువుకున్నా ఉద్యోగాలు దొరకని పరిస్థితుల్లో ఈ రంగంలో స్వయం ఉపాధి పొందుతూ జీవనం కొనసాగిస్తున్నారని, వీరి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత ్వం ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయకపోగా వివిధ రకాల వేధింపులకు గురి చేస్తూ ఈ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, అనువైన స్థలాల్లో అడ్డాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వి. నాగరాజు, సైదా, వెంకటేశ్వర్లు, తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు

*నడిగూడెం, జనవరి 03 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో మంగళవారం దేశ ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎస్ఐ ఎం. ఏడుకొండలు, ఎంఈవో సలీం షరీఫ్, ప్రధానోపాధ్యాయుడు శోభన్‌బాబు, గురుకుల పాఠశాల ఇంచార్జ ప్రిన్సిపాల్ రవికృష్ణ, మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న, బిఎస్పీ నియోజకవర్గ ఇంచార్జ కొండా భీమయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి కె. శ్రవణ్‌కుమార్ తదితరులు సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి జ్యోతి మాట్లాడుతూ చదువుల తల్లి సావిత్రిభాయి పూలే అన్నారు. మహిళా విద్యాభివృద్ధికి ఆమె చేసిన కృషి ఎనలేనిదన్నారు. సమాజంలోని ఎన్నో రుగ్మతలను పారదోలేందుకు ప్రజలను చైతన్యపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపి, గుండు శ్రీనివాస్, సోమయ్య, ప్రవీణ్, రాజేష్, ఉపాధ్యాయులు వసంత, రజిని, నిర్మల, స్వాతి, సుధ, సామినేని శ్రీనివాస్, మిరాజోద్దీన్, కత్తి వెంకటేశ్వర్లు, మౌలానా, సుబ్రహ్మణ్యం, పర్వతాలు, అహల్యాదేవి, గురుస్వామి, గోవర్ధన్, రామారావు, బిఎస్పీ నాయకులు శ్యామ్, వంశీ తదితరులు పాల్గొన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు.



## సమాజానికి శాశ్వత వారధులు జర్నలిస్టులు

*కోదాడ రూరల్, జనవరి 03 ప్రభాతవార్త*




సమాజానికి శాశ్వత వారధులు జర్నలిస్టులు అని, సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను వెలుగులోకి తేవడంలో జర్నలిస్టుల పాత్ర అమోఘమైనదని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జర్నలిస్టు హౌజింగ్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. జర్నలిస్టుల చిరకాల కోరిక అయిన ఇల్లు, ఇంటి స్థలాల సాధనకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు హౌజింగ్ సొసైటీ అధ్యక్షుడు అంజన్‌గౌడ్, ఉపాధ్యక్షుడు పడిశాల రఘు, కార్యదర్శి వంగవీటటి శ్రీనివాసరావు, హరికిషన్‌రావు, డైరెక్టర్లు మల్లిఖార్జునరావు, సోమపంగు గణేష్, వెన్నబోయిన పూర్ణచందర్‌రావు, అక్కిరాజు సంపత్, పిడమర్తి గాంధీ, గోపాలకృష్ణ, లక్ష్మణ్, వాసు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సుధా బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*కోదాడ టౌన్, జనవరి 03 ప్రభాతవార్త*



ఖాతాదారులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా సుధా బ్యాంకు పనిచేస్తుందని సుధా బ్యాంకు చైర్మన్ మీలా మహదేవ్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఖాతాదారుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఖాతాదారుల ఆదరాభిమానాలతో బ్యాంకు అభివృద్ధి చెందుతూ వస్తుందన్నారు. తమ బ్యాంకులో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు గృహ రుణాలు, బంగారంపై రుణాలు, వ్యక్తిగత రుణాలను అందిస్తున్నామన్నారు. ఖాతాదారులందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మారుతున్న టెక్నాలజికి అనుగుణంగా కార్పొరేట్ బ్యాంకులకు ధీటుగా ఖాతాదారులకు అన్ని రకాల సేవలను అందుబాటులోకి తెచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పొనుగోటి నిర్మల, మేనే జింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్, డైరెక్టర్లు, భోనగిరి భాస్కర్, చంద్రశేఖర్, ఏపూరి శ్రవణ్‌కుమార్, బ్రాంచ్ మేనేజర్ రవి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జయప్రకాష్, రావెళ్ల సీతారామయ్య, వేనేపల్లి శ్రీనివాసరావు, గంటా సత్యనారాయణపాల్గొన్నారు.

## సులభ పద్దతిలో విద్యాభోదన చేసేందుకే టిఎల్ఎం

*నిడమనూరు, జనవరి 03 ప్రభాతవార్త*

విద్యార్థులకు సులభమైన పద్దతిలో భోదించేందుకు అర్ధమయ్యేందుకు టిఎల్ఎం ఉపయోగపడుతుందని ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి అన్నారు. మంగళవారం మండల స్థాయి టిఎల్ఎం మేళాను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులకు సృజనాత్మకత ఉన్నప్పుడే విద్యార్థులకు అర్ధమయ్యే రీతిలో భోదించవచ్చన్నారు. టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌తో విద్యార్థులు తొందరగా అర్ధం చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. హాజరు శాతం మెరుగుపరిచేందుకు ఉపయోగపడుతుందన్నారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు నైపుణ్యాలను ప్రదర్శించి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌ను మేళాలో ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొల్లం జయమ్మ, ఎంఈవో బాలు, నోడల్ అధికారి శంకరయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్, నర్సిరెడ్డి., శ్రీనివాసులు, శ్రీనివాస్, సైదులు, అంజయ్య, నరసింహ, సుబ్బారావు, గౌతమి, సుకన్య, మమత, శ్యామల, శేషయ్య, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీని ఘనంగా సన్మానించారు.

## ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి

*నల్లగొండ టౌన్, జనవరి 03 ప్రభాతవార్త*

దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే 192వ జయంతి వేడుకలను మంగళవారం స్థానిక గడియారం సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల విద్య కోసం ప్రత్యేక పాఠశాలలు నెలకొల్పి స్త్రీలు కూడా చదివితేనే సమాజం బాగుపడుతుందని ఆమె భావించి స్త్రీలకు విద్యను భోదించారన్నారు. ప్రభుత్వాలు ఆమె విగ్రహాలను నెలకొల్పి సావిత్రిభాయి పూలే జయంతి, వర్ధంతిలను అధికారకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మిరియాల వెంకటేశం, వడ్డెబోయిన సైదులు, పర్వతాలు, ఎల్వి యాదవ్, మిరియాల యాదగిరి, గుండు వెంకటేశ్వర్లు, జనార్ధన్, బకరం శ్రీనివాస్, రుద్ర లక్ష్మీనారాయణ, చిలుకూరి శ్రీను, పద్మ, దుర్గ, రాధిక, వెంకటాచారి, క్రాంతి, సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితి చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు గడియారం సెంటర్‌లో ఏర్పాటు చేసిన సావిత్రి భాయి పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో మొదటిసారిగా సమాజంలోని బడుగు బలహీనవర్గాల వారికి విద్యను అందించడం ద్వారానే సమాజంలోని బడుగు బలహీన వర్గాల వారికి విద్యను అందించడం ద్వారానే సమాజం అభివృద్దిపథంలో నడుస్తుందన్న గొప్ప ఆశయసాధనర కోసం తన జీవితాంతం విద్య కోసమే అర్పించిన మహానేత, తన భర్త అడుగు జాడల్లో నడుస్తూ మహిళల విద్య కోసం పనిచేశారన్నారు. ఆమె ఆశయసాధన కోసం పనిచేస్తూ విద్య అనే అయుధాన్ని అందరికీ అందుబాటులోకి తెచ్చినప్పుడే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు.

## పీపల్‌పహాడ్‌లో దివీస్ ఉచిత మెగా పశువైద్య శిబిరం

*చౌటుప్పల్, జనవరి 3 ప్రభాతవార్త*




చౌటుప్పల్ మండలం పీపల్‌పహాడ్ గ్రామంలో దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా పశువైద్య శిబిరాన్ని సర్పంచు చీర్క రాణి రంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్య అధికారులు డా॥శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పశువులకు ఉచిత వైద్యం చేసి దివీస్ యాజమాన్యం సమకూర్చిన ఉచిత మందులను అందజేశారు. ప్రతి రైతు దివీస్ ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జ్ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, వంశీకృష్ణ, వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులున్నారు.

## నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలి

*నల్లగొండ టౌన్, జనవరి 03 ప్రభాతవార్త*

పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కెవి రమణాచారి సంబంధిత కాంట్రాక్టర్, అధికారులను ఆదేశించారు. మంగళవారం మున్సిపల్ సిబ్బందితో కలిసి పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల నాణ్యతను పరిశీలించారు. పాతబస్తీలోని మోతికుంట వద్ద ఉన్న ధోబిగార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో నిర్మిస్తున్న ధోబి గార్డు పనులు దాదాపు పూర్తి కావస్తున్నాయని, ఇప్పటికే ప్రహరీగోడ నిర్మాణాలు పూర్తి అయ్యాయని మిగిలిన పనుల కోసం ఇంకా రూ.20 లక్షలు అవసరం ఉందని, అందుకోసం సిడిఎంఆర్‌కు లేఖ రాసినట్లు వివరించారు. అనంతరం కొద చెలిమ బావిని పరిశీలించిన కమీషనర్ బావి చుట్టూ టైల్స్, ప్లాట్‌ఫామ్, నేమ్ బోర్డు ఏర్పాటు చేసి జనవరి 26వ తేదీలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మర్రిగూడ బైపాస్ వద్ద నిర్మించనున్న ప్లై ఓవర్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్లై ఓవర్ నిర్మాణానికి అడ్డుగా ఉన్న భవనాలను తొలగించాలని యజమానులకు విజ్ఞప్తి చేశారు. రూ. 45 కోట్ల బడ్జెట్‌తో నిర్మించనున్న ప్లై ఓవర్ రెండు సంవత్సరాల్లోగా పట్టణ ప్రజలకు అందుబాటులోకి వసుత ఒదని పేర్కొన్నారు. ప్లై ఓవర్ పనులతో పాటు సర్వీస్ రోడ్లను కూడా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగిరెడ్డి, డీఈ అశోక్, వెంకన్న, నరసింహారెడ్డి, జేపీవో ఖాదర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్, ఆర్అండ్‌బి ఎస్ఈ నరసింహ, డీఈ బషీర్, ఏఈ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఎఫ్ఎల్ఎం, టిఎల్ఎం మేళ

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 3 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఎఫ్ఎల్ఎన్, టిఎల్ఎం మేళాను మంగళవారం ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ నారాయణరెడ్డి, ఎంఇఓ నాగవర్ధన్‌రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస రాజు, ఎంఇఓ రాములు, ఎంపిటిసి గాలయ్య, సర్పంచు శ్రీహరి, నోడల్ అధికారి హన్మంతు, హెచ్ఎంలు వేణుగోపాల్, సురేందర్‌రెడ్డి, రమేష్, సుమిత్ర, ఉషారాణి, డిఆర్‌పిలు చొల్లేటి శ్రావణ్‌కుమార్, మమత, అంతటి శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఎస్‌పిఓలో చేరి నాబార్డ్ అందిస్తున్న సేవలు సద్వినియోగం చేసుకోవాలి

*ఆలేరుటౌన్, జనవరి 03, ప్రభాతవార్త:*

ఎస్‌పిఓలో చేరి నాబార్డ్ అందిస్తున్న సేవలు సద్వినియోగం చేసుకోవాలని నాబార్డ్ బిబిఎం వినయ్‌కుమార్, గ్రామ వికాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వస్పరి స్వామిలు అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో గ్రామావికాస్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఆలేరు రైతు ఉత్పత్తి దారుల కంపెనీ కార్యాలయంలో ఎఫ్‌పిఓ డైరెక్టర్లకి ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ నాబార్డు రైతుల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేస్తుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 42 ఎఫ్‌పిఓలకు ఆర్థికంగా నాబార్డు సహకారము అందిస్తుంది. ఈఎఫ్‌పిఓ లకు వ్యాపారం చేసుకోవడానికి 5 లక్షల రూపాయలు గాను, ఎలాంటి పూచి కత్తు లేకుండా 2 కోట్ల వరకు లోన్‌ను మంజూరు చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు కె.సిద్దులు, వి. రవికుమార్, కె. సంపత్‌కుమార్, కె. వెంకటేశ్, జెట్ట బాలనర్సయ్య, ఇక్కిరి శ్రీనివాస్, వి. నర్సయ్య, కె. జహంగీర్, వి. బాలయ్య, వి. రాంనర్సయ్య, వి. సంపత్‌కుమార్, డి. రాజు, జి. యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

*ఆలేరుటౌన్, జనవరి 03, ప్రభాతవార్త:*

పట్టణ కేంద్రంలో సావిత్రిబాయి పూలే 192వ జయంతి పురస్కరించుకొని, మంగళవారం స్థానిక బస్టాండ్ ఆవరణలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



## నేడు ఎమ్మెల్యే రాక

నూతనకల్, జనవరి 03, ప్రభాతవార్త:



నేడు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో జరిగే కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్ కుమార్ రానున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## బోధన అభ్యసన పరికరాల ప్రదర్శన

మోతె, జనవరి 03, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం బోధన అభ్యసన పరికరాల ప్రదర్శన మేలాను గ్రామ సర్పంచ్ మెట్టు అలివేలు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ పి.యాదగిరి, ఎంపీడీవో శంకర్‌రెడ్డి మేళాను సందర్శించి ఉపాధ్యాయులు తయారు చేసిన బోధనాభ్యసన పరికరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి బియాల్‌యన్ చారీ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అనంతుల వెంకన్న, కెవి రామచంద్రయ్య, మామిడి శ్రీను, ఎన్ తిరుమల్‌రెడ్డి, నిమ్మల శ్రీను, రమేష్, పాపిరెడ్డి, వీరారెడ్డి, ముంత శ్రీను పాల్గొన్నారు. ఈ మేళా నందు 20 ప్రదర్శనలు జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగిందని న్యాయ నిర్ణేయతలు తెలిపారు.

## సావిత్రిబాయి పూలే జీవితం నేటి తరానికి ఆదర్శనీయం

### మహిళా లోకానికి నిర్దేశం సావిత్రిబాయి పూలే

మోతె, జనవరి 03, ప్రభాతవార్త:



సావిత్రిబాయి పూలే జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని తాసిల్దార్ యాదగిరి, బీఆర్ఎస్ పార్టీ మడల అధ్యక్షులు శీలం సైదులు యాదవ్, ఎస్సై నాగభూషణరావు అన్నారు. మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా స్వేరోస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ముఖ్యంగా మహిళల హక్కుల కోసం, స్త్రీ విద్య కోసం విశేష కృషి చేసిన మహనీయురాలని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మెట్టు అలివేలు, ఎంపీటీసీ వెంకటరెడ్డి, సిరిపురం దశరథ, స్వేరోస్ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లపల్లి శివకృష్ణ, నాయకులు జీలపల్లి ముత్తయ్య, గుల్ల శ్రీను, గురజాల మల్సూర్, గురజాల నాగరాజు, ఏర్పుల సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిభాయిపూలే జయంతి

నాంపల్లి, జనవరి 03 ప్రభాతవార్త

సావిత్రిభాయి పూలే జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం కెజిబివి పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమాజంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ముఖ్యంగా మహిళల హక్కుల కోసం. స్త్రీ విద్య కోసం విశేష కృషి చేసిన మహనీయురాలని ఆమె సేవలను కొని యాడారు. మహిళలు చదువుకునే హక్కు లేని ఆ రోజుల్లో జ్యోతిరావుపూలే తన భార్య సావిత్రిభాయి పూలేకు చదువు నేర్పించి దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్ది మహిళా పాఠశాలలను స్థాపించిన ఘనత వారిదేనన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎస్‌వో జ్యోతి, కేసిపాక సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో జర్నలిస్టుల సభను విజయవంతం చేయాలి

పెన్‌పహాడ్, జనవరి 03, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు వజ్జ వీరయ్య అధ్యక్షతన విలేకరుల సమావేశంలో జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టులు టియుడబ్ల్యూజే ఇండియన్ జర్నలిస్టుల యూనియన్ పదవ ప్లీనరీ సమావేశం హైదరాబాదులోని జీఎంఆర్ఎస్ కాన్వెంట్ నేషన్ పటాన్ చెరువులో 8వ తారీకు జరగనున్న ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. మంగళవారం పెన్‌పహాడ్ మండల కేంద్రంలో సమావేశ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. జిల్లాలోని జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని



విజయవంతం చేయాలని జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడే యూనియన్‌టియుడబ్ల్యూజే ఒక్కటేనని ఆయన అన్నారు. అనంతరం సభ్యత్వ నమోదు సేయించినారు. రెండవసారి ఏకగ్రీవంగా టియుడబ్ల్యూజే సంఘం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైనందున మండల టీయూడబ్ల్యూజే విలేకరులు యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు.

## గిరిజన బాలిక లైంగిక దాడిపై విచారణ

తుంగతుర్తి, జనవరి 03, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో తెలంగాణ గిరిజన బాలికల కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న బాలికపై ఆదివారం రాత్రి లైంగిక దాడి జరిగిన సంఘటనను అధికారులు మంగళవారం కళాశాలకు చేరుకుని విచారణ చేపట్టారు. ఈ మేరకు ఆర్డీఓ లక్ష్మయ్యతో పాటు డీఎస్పీ నాగభూషణం పాఠశాలకు చేరుకుని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులను అడిగి విషయం తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. ఈ మేరకు ఆర్డీఓ లక్ష్మయ్య ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులను ప్రత్యేకంగా విచారించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పాఠశాలలో జరిగిన విషయంపై పూర్తిగా తాను విచారణ చేపట్టానని నివేదికను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. పాఠశాలలో అనేక మౌలిక సమస్యలు ఉన్నాయని త్వరలో వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించనున్నట్లు తెలిపారు. అనంతరం డీఎస్పీ నాగభూషణం



మాట్లాడుతూ లైంగిక దాడి జరిగిన విషయంపై పూర్తిగా విచారణ చేపట్టామని ఈ దాడికి పాల్పడిన నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు పోక్సో కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు విద్యార్థులకు షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు నైతిక విలువలతో పాటు చదువు యొక్క ఆవశ్యకతతో పాటు షీ టీంపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ రాంప్రసాద్, యం.ఆర్ఐ మొహబూబలి, ప్రిన్సిపల్ దుర్గాభవానితో పాటు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే

### జడ్పిటిసి దావుల వీరప్రసాద్

అర్వపల్లి, జనవరి 03, ప్రభాతవార్త:



తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయ్ పూలే అని జెడ్పిటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ అన్నారు. మంగళవారం సావిత్రి బాయ్ పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బైరబోయిన సునితరామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్, దేవాలయ చైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, బీఆర్ఎస్ నాయకులు జిల్లా కిరణ్‌కుమార్, కొప్పోజు వెంకన్న, అంకిరెడ్డి శ్రీనివాస్, బరికె శ్రీనివాస్ ,కోమారి నాగరాజు, రాగి అనిల్, గుగ్గిళ్ల వేణు, రవీందర్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఘంటసాలకు ఘన సత్కారం

ఆత్మకూర్ఎస్, జనవరి 03, ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన గ్రామీణ ఘంటసాల బుర్రి వెంకటేశ్వర్లుకు రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయిలో ఘణసత్కారం లభించింద. గానగంధరుడు కీర్తిశేషులు ఘంటసాలశత జయంతి ఉత్సవాల్లో భాగంగా హుజూర్‌నగర్ స్పందన నాట్య మండలి నిర్వహించిన రాష్ట్రస్థాయి పాటలు పోటీల్లో గురు వెంకటేశులకు రాష్ట్ర స్థాయి బహుమతి లభించింది. శ్రీ యువ భారతి సంస్కృతి కళ మండలి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. పాడుతా తీయగా ఫేమ్ సంగీత దర్శకులు డాక్టర్ రాజబాబు, ప్రముఖ సాహితీ వేత్త గుంటి పిచ్చయ్య, చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. హెప్ స్వేచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పాటిల్, జేసీ మోహన్‌రావు, పీడీ కిరణ్‌ల చే ఘనంగా పొందారు.

## నేడు మండలానికి ఎమ్మెల్యే రాక

తుంగతుర్తి, జనవరి 03, ప్రభాతవార్త:

నేడు మండలంలో జరుగు పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కిషోర్‌కుమార్ హాజరవుతున్నట్లు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల పరిధిలోని దేవుని గుట్ట తండా గ్రామంలో పంచాయితీ నూతన భవనం ప్రారంభోత్సవం మండల కేంద్రంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ పనులకు శంకుస్థాపనతో పాటు తాశీల్దార్ కార్యాలయంలో షాదీ ముబారక్ కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మండల స్థాయి బోధనాభ్యసన సామాగ్రి మేలా కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

## పెన్‌పహాడ్ డాక్టర్ స్రవంతి

పెన్‌పహాడ్, జనవరి 03, ప్రభాతవార్త:



పెన్‌పహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన డాక్టర్‌గా స్రవంతి మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. మరో డాక్టర్ నాగునాయ్ కూడా బుదవారం పదవి బాధ్యతలు చేపట్టనున్నట్లు విశ్వసనీయ సమాచారం నాగునాయక్ మండల పరిధిలోని రత్య తండా గ్రామానికి చెందిన వారు కావడం విశేషం ఈ సందర్భంగా డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం సేవలను మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఆరోగ్య కేంద్రం సిబ్బంది నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ స్రవంతికి శుభాకాంక్షలు తెలిపారు.

## సావిత్రిబాయి పూలే జయంతి

చండూరు/గట్టుప్పల్,3జనవరి,ప్రభాతవార్త:



గట్టుప్పల్ మండలం తేరేటపల్లి గ్రామంలోని స్థానిక పాఠశాలలో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగావిద్యార్థులకు నోట్ పుస్తకాలు ,పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చండూరు గట్టుప్పల్ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కట్ట స్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కట్ట నాగరాజు, సాయి, శేఖర్, అనిత,శ్రీశైలం, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# భోదన మెరిసేలా... విద్యార్థులు మురిసేలా

## మండల కేంద్రాల్లో టిఎల్ఎం మేళా

## ఉత్తమమైన 20 టీఎల్ఎంలు జిల్లా స్థాయికి ఎంపిక



**చిట్యాల రూరల్, జనవరి 03 ప్రభాతవార్త**

విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు పెంపొందించమే లక్ష్యంగా రాష్ట్ర విద్యాశాఖ తొలిమెట్టు కార్యక్రమాన్ని అమలు చేస్తుంది. ఇప్పటికే 1-5 తరగతుల ప్రాథమిక విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంపొందించేందుకు ఆగస్టు 16 నుండి ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం చివరి నాటికి విద్యార్థులకు రాయడం, చదవడం, కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగహారాలపై పట్టు సాధిం చేందుకు ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ప్రారం భించారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పింది విద్యార్థులకు సులువుగా అర్ధం చేసుకునేందుకు భోదనోపకరణాలు అవసరమని తొలిమెట్టు కార్యక్రమాన్ని పరిశీలించిన బృందాలు సర్వేలో తేల్చాయి. ఉపాధ్యాయులు పాఠ్యాంశాలకు సరిపడా ఉపకరణాలు ముందే సిద్దం చేసుకుని భోదించాలని సూచించాయి. ఇందులో భాగంగానే ఉపాధ్యాయులు పాఠ్యాంశ భోదనన కోసం తయారు చేస్తున్న టీఎల్ఎంలపై మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉపాధ్యాయులు భోదనోపకరణాలతో మేళా నిర్వహించాలని ఉన్నత స్థాయి అధికారులు నిర్ణయించారు. ఈ మేళాలో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి ఉపాధ్యాయులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. ఎంపికైన టిఎల్ఎంలు రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటులోకి తీసుకు రానున్నారు. ఉపకరణాలతో భోదిస్తే విద్యార్థులకు సులువుగా అర్థం కావడంతో పాటు వారిలో ఆలోచన శక్తి పెరుగుతుందని విద్యాశాఖ అధికారులు పేర్కొంటున్నారు.

**మండల స్థాయిలో 20 ఉపకరణాల ఎంపిక...**

ఈ నెల 3న మండల స్థాయిలో భోదనోపకరణాల మేళా జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు నిర్వహించారు. టిఎల్ఎంలలో వివిధ అంశాలను పరిగణన లోకి తీసు కుని మార్కులను కేటాయించారు. తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం విషయాలలో ఐదు చొప్పున మొత్తం 20, అలాగే భవిత కేంద్రానికి చెందిన ఒక ఉత్తమమైన ఉపకరణాలను ఎంపిక చేశారు. వీటిని ఈ నెల 6న నిర్వహించే జిల్లా స్థాయి మేళాకు తీసుకెళ్తారు. జిల్లా స్థాయిలోనూ ఉత్తమమైన వాటిని రాష్ట్ర స్థాయి మేళాకు ఎంపిక చేస్తారు.





**అభ్యసన వేగవంతం...**

టిఎల్ఎం ఉపయోగిస్తే విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం కలుగుతుంది. దీంతో అభ్యసన వేగవంతం అవుతుంది. భోదనకు తక్కువ సమయం తీసుకోవడంతో పాటు వివిధ విషయాలపై ఒకేసారి అవగాహన కలుగుతుంది. ఉపాధ్యాయుల సంఖ్య తక్కువగా ఉన్న చోట బహుళ తరగతి భోదనకు ఇది ఉపయుక్తంగా ఉంటుంది. వెనుకబడిన విద్యార్థులకు బొమ్మలతో భోదన చేయడం వలన విషయాన్ని తేలికగా అర్ధం చేసుకుంటారు. సృజనాత్మకతను వెలికితీయవచ్చు. మానసిక ఒత్తిడికి గురి కాకుండా ఉంటారు.

**కృత్యాధార భోదనే ఉత్తమ మార్గం: చెన్నూరు నర్సింగరావు, నోడల్ అధికారి, చిట్యాల**

విద్యార్థులకు భోదనోపకరణాలతో భోదించడమే ఉత్తమ మార్గం. టిఎల్ఎం వినియోగించడం ద్వారా ప్రత్యక్ష అనుభవం కలుగుతుంది. వీటి ద్వారా వారి సృజనాత్మకతను వెలికితీయవచ్చు. బొమ్మలతో భోదన అందరికీ ఇంపుగా ఉంటుంది. ఈ మేళాలో ఉత్తమమైన వాటిని ప్రతి సబ్జెక్టుకు 5 చొప్పున మొత్తం 20 ప్రదర్శనలను జిల్లా స్థాయికి ఎంపిక చేశాం.

**విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరం: కూకుట్ల నర్సింహ, ఎంఈవో, చిట్యాల**

సాధారణ భోదన, నల్లబల్లలపై బొమ్మలు గీసి చెప్పే పాఠాల కన్నా భోదనోపకరణాలతో భోదించే పాఠాలు విద్యార్థులకు ఆకట్టుకుంటున్నాయి. ఇవి వారి మనసులో నిక్షిప్తమై ఉండడంతో పాటు వారు తేలికగా అర్థం చేసుకుంటారు. ఇది విద్యార్థులకు ఎంతో ప్రయోజనకం, వీటిని తయారు చేయడంతో పాటు ఇతరులు ప్రదర్శించిన బొమ్మలు చూడడం వలన ఉపాధ్యాయులు ఇప్పటి కన్నా మరింత మెరుగ్గా భోదించే అవకాశం ఉంటుంది.

# ఉపాధీహామి కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పవనిసరి:ఎపివో శ్రీనివాస్

**పెద్దఅడిశర్లపల్లి,జనవరి 03,ప్రభాతవార్త:**



మహాత్మగాంధి జాతీయ ఉపాధిహామి పథకంలో పనులకు వెళ్లే కూలీలకు ఆధార్ అనుసంధానం చేసుకుంటేనే వేతన చెల్లింపు జరుగుతుందని ఎపివో శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని 31 గ్రామపంచాయతిలో మొత్తం జాబ్ కార్డులు 14703 కుటుంబాలకు జాబ్ కార్డులు ఉండగా అందులో 21019 మంది కూలీలు ఉన్నారు.ఆయా గ్రామాల కూలీలందరు తప్పనిసరిగా ఆధార్ కార్డును నూతనంగా తీసుకవచ్చిన సాఫ్ట్‌వేర్‌లో అనుసందానం చేసుకోవాలని అన్నారు.జనవరి 1 నుంచి పనులకు వేళ్లే కూలీల వివరాలు ఆధార్ అనుసంధానమైన కూలీలకు మాత్రమే ఆన్‌లైన్‌లో హాజరు నమోదు జరుగుతుంది,మండలంలోని ఉపాధిహామి కూలీలు ఆధార్‌లో ఉన్న పేరును జాబ్ కార్డులో పేరుతో సరిచేసుకుని పనులకు వెళ్లాల్సి ఉంటుంది.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధీహామి పథకంలోని బోగస్ కార్డులను తోలగించి పథకాన్ని మరింత పారదర్శకత పెంచేందుకు లబ్దిదారుల జాబ్ కార్డులకు ఆధార్ అనుసంధానం ప్రక్రియ ప్రారంబించిందని తెలిపారు.గ్రామాలలోని కూలీలు గ్రామస్థాయిలో ఉన్న క్షేత్రసహయకులకు,పంచాయతీ కార్యదర్శులకు జాబ్ కార్డు,ఆధార్ కార్డు జీరాక్స్‌లు అందచేయాలని కోరారు.

# చౌటుప్పల్‌లోని బిసి కాలనీ ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

**చౌటుప్పల్, జనవరి 3 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని బిసి కాలనీలో ఉన్న మండల ప్రజా పరిషత్ పాఠశాల మోడల్ స్కూల్‌గా ఎంపిక కాగా మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ పాఠశాలను సందర్శించారు. పాఠశాల నిర్మాణంలో పెయింటింగ్, విద్యుత్ సైకర్యాలు, తరగతి గదుల రిపేర్లు, హాండ్ వాష్ ఏరియా, టాయిలెట్స్‌లను ఆయన పరిశీలించారు. గ్రీనరీ లాంటి చిన్న చిన్న పనులను పూర్తిద చేసుకుని ప్రారంభానికి సిద్ధం కావాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ నారాయణరెడ్డి, ఇంచార్జీ మున్సిపల్ కమిషనర్ నరేందర్‌రెడ్డి, ఎంఇఓ నాగవర్ధన్‌రెడ్డి, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్లు తదితరులున్నారు.

# గ్రామాల అభివృద్దే కేసీఆర్ లక్ష్యం

**పెద్దఅడిశర్లపల్లి,జనవరి 03,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాల అభివృద్దే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు,దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీందర్‌కుమార్ అన్నారు.మంగళవారం నాడు ఆయన మండలంలోని పలు గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్బంగా ఆయనకు కోలాటాల నృత్యాలతో మహిళలు,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మన ఊరు-మన ప్రభుత్వం-మన పథకంలో భాగంగా రాంపురం, మూనావత్‌తండా గ్రామపంచాయతీలోని పలు ఆవాసాల గ్రామల్లోని రూ.20 లక్ష్యలతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రవిందర్‌కుమార్ చేతుల మీదగా శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాలను అన్నిరంగాలల్లో అభివృద్ధి చేసే యందుకు తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తండాలను గ్రామపంచాయతీలుగా చేసి ప్రత్యేకమైన నిధులను మంజూరు చేయడం ద్వారా అభివృద్దికి పెద్దపీట వేశామన్నారు.ఎప్పుడు ఎక్కడ జరగనంత అభివృద్ధి మండలంలో జరిగిందని అన్నారు. ఆయా గ్రామాల గ్రామపంచాయతీలోని ఉన్నట్టు వంటి సమస్యలను పరిష్కరించాలని సంబందించిన అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న



సంక్షేమా పథకాలు, చేస్తున్న అభివృద్ధి దేశంలోని ఏ రాష్ట్రంలో లేని పథకాలను అమలు చేసి దేశంలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ నంబర్‌వన్‌గా తెలంగాణ రాష్ట్రం ఉందని తెలిపారు. గ్రామాలలో సంక్షేమా పథకాలు ఆసరా పెన్షన్,రైతుభీమా,రైతుబంధు,కళ్యాణలక్ష్మి,షాధీ ముభారక్,రైతులకు 24 గంటల ఉచిత కరెంటు లాంటి పథకాలతో గ్రామాలలోని ప్రతి ఇంటికి లబ్ది చేకూరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,పిఏసీఎస్ చైర్మన్ యల్గూరి వల్లపురెడ్డి,వైస్ ఎంపీపీ అర్వపల్లి సరిత నర్సింహ్మా, మార్కెట్ కమిటి సభ్యులు ఎర్ర యాదగిరి,సర్పంచులు నేనావత్ శివాజీనాయక్,మునావత్ సింధు రమేష్‌నాయక్, సర్పంచుల ఫోరం మండల అద్యక్షులు మునగాల అంజిరెడ్డి,ఎంపిటీసీల ఫోరం మండల అద్యక్షులు మేగావత్ బన్సిలాల్, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రదాన కార్యదర్శి తోటకూరి పరమేష్,సర్పంచ్ శీలం శేఖర్‌రెడ్డి, కల్గూరి శ్రీనివాస్‌రెడ్డి,కడారి శ్రీనివాస్ యాదవ్, బోయ సుదాకర్‌రెడ్డి, బోడ్డుపల్లి కృష్ణ, మహేందర్, కర్ణయ్య, శ్రీను, కొండల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలంటూ కలెక్టర్‌కు వినతి

**దామరచర్ల జనవరి 3 ప్రభాతవార్త**

వాడపల్లి వద్ద నూతనంగా నిర్మించ తలపెట్టిన కృష్ణా, గోదావరి పవర్‌ప్లాంట్ మరియు రసాయన పరిశ్రమల ఏర్పాటు కోసం ఈనెల 5న



నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణను రద్దు చేయాలంటూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో వాడపల్లి గ్రామస్థులు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడుతూ ఇప్పటికే కాలుష్య ఫ్యాక్టరీల వలన పరిసర గ్రామప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గతంలో డక్కన్ క్రోమైట్ ఫ్యాక్టరీ వేల టన్నుల విష వ్యర్థాలను నిర్లక్ష్యంగా వదిలివేసిందని, ఇప్పుడు కొత్తగా మరో రసాయన ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం పట్ల పరిసర గ్రామాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందని అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కూడా గ్రామాలకు రెండుకిలోమీటర్ల దూరంలోఉన్న ఫ్యాక్టరీ ఆవరణలో ఏర్పాటు చేయడం యాజమాన్యం తమ పబ్బం గడుపుకోవడం కోసమే అన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, వాడపల్లి మాజీ సర్పంచులు ఎల్‌వి.సత్యనారాయణ, సుబ్బయ్య, బత్తుల శ్రీనివాస్, చెన్నయ్య, దుర్గాప్రసాద్, భిక్ష మాచారి తదితరులు పాల్గొన్నారు.

# డైరీ ఆవిష్కరణ

**శాలిగౌరారం, జనవరి 03 ప్రభాతవార్త**

తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ డైరీని మంగళవారం ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి టి. హరీష్‌రావు తన నివాసంలో ఆవిష్కరించారు. మంత్రికి పలువురు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ స్టేట్ ప్రెసిడెంట్ భూతం యాకమల్లు, కార్యదర్శి నగేష్, ఉపాధ్యక్షుడు గోగుల శ్రీనివాస్, రవీందర్‌గౌడ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## టిఎల్ఎం మేళాను ప్రారంభించిన ఎమ్మెల్యే చిరుమర్తి

నకిరేకల్,3జనవరి,ప్రభాతవార్త:



తరగతి గదిలో పాఠాలు బోధించడంతో పాటు సమాజ నిర్మాణంలోనూ ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారంస్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి భోధనాభ్యసన సామాగ్రి ,టిఎల్ఎం మేళాను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య అందించడం జరుగుతుందని తెలిపారు . అనంతరం దేశ తొలి మహిళాఉపాధ్యాయురాలు మహిళల విద్యకోసం నిరంతరం పాటు పడిన సమాజిక ఉద్యమ కారిణి సావిత్రిబాయి పూలే 192వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## ఘనంగా అయ్యప్ప పడిపూజా మహోత్సవం

నకిరేకల్,3జనవరి,ప్రభాతవార్త:



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని నూతన హోటల్లో మంగళవారం అశోక్ గురుస్వామి 18వ పడిపూజా మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి గుడినుండి ఉత్సవమూర్తి విగ్రహాన్ని పుర వీధుల గుండా ఏరేగింపు సేవ నిర్వహించారు. గురుస్వాములు ఆరాల వెంకన్న, విశాఖ స్వామి, దయాకర్, నారి రామచంద్ర స్వామిల ఆధ్వ ర్యంలో ఈ సేవ సాగింది. అనంతరం స్వామివారికి అష్టోత్తరాలు, పాలాభిషేకం, విభూదాభిషేకం, పంచామృతాభిషేకం తదితర పూజా భిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన భజన కార్యక్రమాలలో గోపిశెట్టి గిరి స్వామి భక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్య క్రమంలో గురుస్వాములు రామ చంద్ర స్వామి, ఆరాల వెంకన్నస్వామి, విశాఖ స్వామి, దయాకర్, తిరుమలేష్, రామకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్ స్వాములు పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేశారు.

## సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

తిప్పర్తి,3జనవరి,ప్రభాతవార్త:



సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని తిప్పర్తి ఎంపిపి ఎం.విజయమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని ఇండ్లూరు గ్రామంలో సాంస్కృతిక సారధి కళాకారులు సంక్షేమ పథకాలపై ఆట పాటలతో ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు, దళిత బంధు, రైతు భీమావంటి తదితర పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతేకాకుండా పరిసరాలను పరిశుభ్రత, మూఢనమ్మకాల నిర్మూలన వంటి అంశాలపై ఆటపాటలతో ప్రజలకు కళాకారులు వివరించి చెప్పడం బాగుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ సారధి కళా కారులు రేపూరి ప్రతాప్ సునీత, పుష్ప వసంత, కొండల్ ,శ్రీను, ఇందిరా, ఇరిగి శ్రీను, సైదమ్మ, లతీఫ్, మల్లిక, వెంకట్, ప్రియాంక, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 18నుండి రెండవ విడత కంటివెలుగు

**.... కార్యక్రమం విజయవంతం చేయాలి**

**.... మంత్రి హరీష్‌రావు**





నల్లగొండ ప్రతినిధి,3జనవరి,ప్రభాతవార్త:

ఈ నెల 18నుండి ప్రారంభించనున్న కంటి వెలుగు 2వ విడత కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టి. హరీష్‌రావు అన్నారు.కార్యక్రమ నిర్వహణపై రాష్ట్ర మంత్రులు , ప్రజా ప్రతినిధులు, మున్సి పల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో మంత్రి హరీష్‌రావు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేస్తూ కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో, ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించాలని , అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు, మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ శాఖ మంత్రి జి. జగదీశ్‌రెడ్డి, రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ప్రత్యేక అధికారి అరవింద్ కుమార్ , పంచాయితీరాజ్ మున్సిపల్ శాఖ, ఉన్నతాధికారులతో కలిసి హైద్రాబాద్‌నుండి జిల్లా మంత్రులు,జిల్లా కలెక్టర్లు, ప్రజా పరిషత్ చైర్మన్‌లు శాసన సభ్యులు , శాసన మండలి సభ్యులు వివిధ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వహించి ఈనెల 18న నిర్వహించ బోయే 2వ విడత కంటివెలుగు కార్యక్రమంపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూప్రపంచంలో ఎక్కడా జరగని పెద్ద కార్యక్రమంఅని ఈ కార్యక్రమంఒ గిన్నిస్ బుక్‌లో నమోదు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 54లక్షలమందికి గ్రామ గ్రామంలో షెడ్యూల్‌వారిగా క్యాంపులు నిర్వహించి 50లక్ష మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు అందించడం లక్ష్యంగా నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు.కంటి పరీక్షలు నిర్వహించి 2రకాల కళ్లజోళ్ళు అందించనున్నట్లు దీనిలో భాగంగా రీడింగ్ గ్లాస్ కింద30లక్షలకళ్లజోళ్లు రెడీగా ఉన్నాయని, జిల్లా కు చేర్చడం జరుగుతుందని ప్రోగ్రాం ప్రారంభంలోపు జిల్లాకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రెండవ రకం గ్లాసెస్ 15రోజులలో జిల్లాకు పంపించడం జరుగు తుందని ఒక వారంలో లబ్ధిదారునికి అందించడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ కార్యక్రమ నిర్వహణ విజయవంతంకు ప్రణాళికాబద్దంగా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.తీసుకుంటామని తెలిపారు. ఈ .కార్యక్రమంలో నల్లగొండ, దేవరకొండ నియోజకవర్గ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, రవీంద్ర కుమార్ నాయక్; స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా, మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కొండల్ రావు, ఉప వైద్యాధికారి డా. వేణుగోపాల్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

నల్లగొండ ప్రతినిధి,3జనవరి,ప్రభాతవార్త:




నల్లగొండ జిల్లా కేంద్రంలోని బిసి బాలుర హాస్టల్‌లో చదువులతల్లి సావిత్రిబాయి పూలే 192వ జయంతి సందర్భంగా మంగళవారం యుఎస్ ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వంగూరి వెంకటేశ్వర్లు హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో మహిళలకు మొట్టమొదటిసారిగా చదువు ఉండాలని స్వయంగా ఆమె మహిళలకు పాఠాలు నేర్పిన ఘనత సావిత్రిబాయి పూలేదని అన్నారు. ఆధునిక విద్యద్వారానే స్త్రీకి విముక్తి సాధ్యపడుతుందని గట్టిగా నమ్మి తన భర్త జోతిరావుపూలేతో కలిసి 1848జనవరిలో పూణేలో మొట్టమొదటిసారిగా బాలికల పాఠశాలను ప్రారంభించారని కొనియాడారు. మహిళా విద్యకు తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగమూర్తి అని, సావిత్రిబాయి పూలే మహిళా సాధికారతకు మరింత ఊతం ఇవ్వాలని అదేవిదంగా బాలిక విద్య నూరు శాతం సంపూర్ణం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా అధ్యక్షులు భూతం మణి కుమార్, కమిటి సభ్యులు ఆర్.కె.కృష్ణ,భూతం అరవింద్, నాయకులు మదు,లవకుమార్; శ్రీకాంత్, జస్వంత్, తదితరులు పాల్గొన్నారు.

# నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

పెద్దఅడిశర్లపల్లి,జనవరి 03,ప్రభాతవార్త:



నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీందర్‌కుమార్ అన్నారు.మంగళవారం నాడు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో టిఎల్‌యం (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్) మేళను ఎమ్మెల్యే రవీందర్‌కుమార్ చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు-మన బడి పథకం క్రింద పాఠశాలలో మౌలిక సదుపాయలు ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తుందని అన్నారు,కార్పోరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యను అందించడం జరుగుతుందని అన్నారు, అనంతరం భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె చిత్రా పటాన్నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పూలే ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,పిఏసీఎస్ చైర్మన్ యల్లూరి వల్లపురెడ్డి, వైస్ ఎంపీపీ అర్వపల్లి నరితనర్సింహ్మ,మార్కెట్ కమిటి సభ్యులు ఎర్ర యాదగిరి,ఎంతవో తరి రాములు, సర్పంచుల ఫోరం మండల అద్యక్షులు మునగాల అంజిరెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు మేగావత్ బస్సిలాల్, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తోటకూరి పరమేష్,సర్పంచ్ శీలం శేఖర్‌రెడ్డి, కల్లూరి శ్రీనివాస్‌రెడ్డి, కడారి శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యాయులు మల్లేష్, సాగర్, నాయకులు బోయ సుదాకర్‌రెడ్డి, బోడ్డుపల్లి కృష్ణ, మహేందర్, కర్ణయ్య, శ్రీను, కొండల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి

దేవరకొండ,3జనవరి,ప్రభాతవార్త:



భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 192వ జయంతి వేడుకలను పురస్కరించుకుని మంగళవారం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో బిసి ఉద్యోగుల సంఘం దేవరకొండ డివిజన్ కమిటి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సమాజానికి ఆమె చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ సావిత్రిబాయి ఆశయాలను సాధించాలని నినదించారు. ఈ కార్య క్రమంలో బిసి ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు లింగంపల్లి మధు, ప్రధాన కార్యదర్శి రవి, ఉద్యోగులు రఘు, శ్రీను, జయప్రకాష్; సోమ్లానాయక్, మహేష్, నరేష్; కోటేష్, వినోద్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జీవితం స్ఫూర్తిదాయకం

***హాలియా, ప్రభాతవార్త. జనవరి 3:***

మహిళా విద్యాభివృద్ధి కోసం సామాజిక దురాచాలను నిర్మూలించేందుకు తాడిత పీడిత ప్రజల హక్కుల పరిరక్షణ కోసం అణగారిని వర్గాల ప్రజల్లో అత్మగౌరవం అత్మవిశ్వాసం పెంపొందించేందుకు విద్య అవసరమని అణగారిని వర్గాల మహిళల కోసం అనేక పాఠవాలలు నెలకోల్పిన సావిత్రిబాయి పూలే జీవితం స్ఫూర్తిదాయకమని జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, బీఅర్ఎస్ రాష్ట్ర నాయకులు సాదం సంపత్‌కుమార్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా అమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సావిత్రిబాయి అశయాలను అచరణలో అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ అని అన్నారు. కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, గుంటుక వెంకట్‌రెడ్డి, జువ్వాజి వెంకటేశ్వర్లు, కూరాకుల వెంకటేశ్వర్లు, ఎన్నమల్ల సత్యం, దొరేపల్లి వెంకటేశ్వర్లు, ప్రసాద్‌నాయక్, సురభి రాంబాబు, పోషం శ్రీనివాస్‌గౌడ్, చల్లా మట్టారెడ్డి, సైదాచారి, బందిలి సైదులు, రెడ్డిపల్లి జానకిరాములు, బుర్రి మొగులయ్య, గార్లపాటి ఎల్లయ్య, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

**బీసీ సంక్షేమ సంఘం అధ్వర్యంలో:** సావిత్రిబాయి పూలే 192వ జయంతిని బీసీ సంక్షేమ సంఘం అధ్వర్యంలో హాలియా ప్రధాన సెంటర్‌లో ఘనంగా నిర్వహించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జువ్వాజి వెంకటేశ్వర్లు, కూరాకుల వెంకటేశ్వర్లు, ఎన్నమల్ల సత్యం, పోషం శ్రీనివాస్‌గౌడ్, సురభి రాంబాబు, గడ్డం రమణయ్య, కొంగరి రమణయ్య, అంజనేయులు, సైదాచారి, రామలింగయ్య, కాశయ్య, పెదసైదులు, గడ్డం కృష్ణఎయ్య, సతీస్, మొగులయ్య, జానకిరాములు, రామలింగయ్య, ఎల్లయ్య, శ్రీరామ్ మహేష్, రాములు, బాషా తదితరులు పాల్గొన్నారు.

**చల్మారెడ్డిగూడెంలో:** అనుముల మండలం చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా





చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధా నోపాధ్యాయులు అకురాతి అమృతయ్య, ఉపాధ్యాయులు పల్‌రెడ్డి నిర్మల, మందా సైదులురావుగౌతమ్, తుమ్మకొమ్మ రామకృష్ణ, వడ్త్యా సునీత, గార్లపాటి శ్యామలాదేవి, తీగల మల్లీఖార్జున్, కొరేపాక చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## కారణాలు తెలపకుండా పోడు ధరఖాస్తులను తిరస్కరిస్తే మరో పోరాటానికి సిద్ధం

***హాలియా, ప్రభాతవార్త. జనవరి 3:***

కారణాలు తెలపకుండా పోడు ధరఖాస్తులను తిరస్కరిస్తే మరో పోరాటానికి సిద్ధం అవుతామని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అర్.శ్రీరాంనాయక్ అన్నారు. మంగళవారం హాలియాలోని ఉద్యోగుల భవన్‌లో నిర్వహించిన తెలంగాణ గిరిజన సంఘం నాగార్జునసాగర్ ప్రాంత మండల మహాసభలకు హాజరై మాట్లాడుతూ పోడు భూములకు హక్కులు ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా 44.5 లక్షల మంది 12 లక్షలత ఎకరాల్లో గిరిజనులు, పేదలు ధరఖాస్తు చేసుకున్నారని కానీ వివిధ కారణాల చూపి అటవీ అధికారులు ఇష్టారాజ్యంగా ధరఖాస్తులను తిరస్కరించడం అన్యాయమన్నారు. ధరఖాస్తు చేసుకున్న అర్కుహలైన ప్రతి పోడు రైతుకు 10 ఎకరాల లోపు హక్కులు కల్పించాలని లకపోతే మరో పోడు రైతు పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. సంఘం నాయకులు అర్.నరేష్, చిట్టిబాయి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముడావత్ మునినాయక్, కొర్రా శంకర్‌నాయక్, అవుతా సైదయ్య, కొండేటి శ్రీను, అకారపు నరేష్, కోడే



రమేష్, కోటేష్, కారంపూడి ధనమ్మ, కొర్ర రాజు, చిట్టిపోలు హరి, రవి, గాసిరాం, సీతారాం, సుజాత, పార్వతి, కవిత, చందు, నవీన్, వివిధ మండలాల గిరిజన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భోదన అభ్యాసన సామాగ్రితో విద్యార్ధికి అధ్యయనం సులువు: ఎమ్మెల్యే

***హాలియా, ప్రభాతవార్త. జనవరి 3:***

కఠినమైన పదాలను సలువుఉగా అర్ధం చేసుకునే విధంగా భోదన ఉపకారణాలు తయారు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మంగళవారం హాలియా మున్సిపాలిటీలోని నిర్మల పాఠశాలలో మండల విద్యాశాఖ అధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి భోదనాభ్యసన సామాగ్రి(టీఎల్ఎమ్) మేళా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రతి ఉపాధ్యాయుని స్థలిని పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ భోదన అభ్యాసన సామాగ్రితో విద్యార్థులకు చదువు సులువుగా అవుతుందన్నారు. అదే విధంగా అనుముల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఈమేళాలో జిల్లా స్థాయికి ఎంపిక కావడంతో ఈవీఎస్ విభాగంలో లోక్యానాథ్, ఇంగ్లీష్‌లో మన్నెం సౌజన్యం, గణితంలో కంచర్ల



రజితలకు ఎమ్మెల్యే భగత్ ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం పీఅర్‌టీయు టీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను అవిష్కరించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి లావూరి బాలు, మండల నోడల్



అధికారి వెంకటేశం, మున్సిపాల్ చైర్మన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, జువ్వాజి వెంకటేశ్వర్లు, దొరేపల్లి వెంకన్న, సురభి రాంబాబు, ఉర్లగొండ వెంకటయ్య, సైదాచారి, బందిలి సైదులు, అన్వరుద్దీన్, రావిళ్ల చెన్నయ్య, దుబ్బ డేవిడ్‌రాజు, అంజనేయులు, గార్లపాటి ఎల్లయ్య, చినపాక వెంకటేశం, గుండా కృష్ణమూర్తి, చంద్రుడనాయక్, నిమ్మల నిర్మలాదేవి, మన్నెం వెంకటేశ్వర్లు, మంచికంటి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం

***తిప్పర్తి,3జనవరి,ప్రభాతవార్త :***



అయ్యప్ప దీక్ష మనిషి ప్రవర్తనలో మార్పు తీసుకువస్తుందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆయన తిప్పర్తి మండల కేంద్రంలో మంగళవారం సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో య్యప్ప , హనుమాన్ తిరుపతమ్మ స్వాములు వివిద మాలధారణ స్వాములతో కలిసి ప్రత్యేక పూజలో పాల్గొన్న అనంతరం గ్రామస్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నియమ, నిష్టలతో చేసే అయ్యప్ప దీక్ష మనిసి పవ్రర్తనలో మార్పు తీసుకొస్తుందని అన్నారు. దీక్షమండలి కాలంలో 41రోజులపాటు దీక్షలో ఉన్న భక్తులు సన్మార్గంలో నడిచేలా చేస్తుందని, అందుకే ఈ దీక్ష తీసుకునే భక్తుడిని దేవుడిగా భావిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములుబ్రహ్మాచారి, బొల్లేపల్లి సైదులు, గంగాధర్, రమేష్‌రెడ్డి, మల్లయ్య, వినయ్ కుమార్, సంతోష్, పల్లెకృష్ణ, వెంకటేష్; ఎమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. నాయకలు ఎండి.ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో

***కొండమల్లేపల్లి,3జనవరి,ప్రభాతవార్త:***

కొండమల్లేపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాద్యాయులు చెరుపల్లి శ్రీనివాసులు, సముద్రాల శీనయన, కొర్ర లోక్యానాయక్; చంద్రయ్య, జగదీష్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, శ్రీపతిరావు, వెంకటేశ్వర్లు, నీరజ, కలమ్మ, ఉమామహేశ్వరి, అక్కిరరెడ్డి, ఈదయ్య, ఈశోక్‌కుమార్; దేవకుమార్, నల్లా నరసింహ, అజాహర్, సూర్య, లింగారెడ్డి, నరసింహచారి, సీతారాం, పిజే నరసింహారావు, నాగరాజు, సరస్వతి, సహిద, సమీం, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతి



తిప్పర్తి,3జనవరి,ప్రభాతవార్త: సంఘ సంస్కర్త మహిళల చదువుకై నిరంతరం పాటు పడిన భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 192వ జయంతిని కాంగ్రెస్ పార్టీట ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని క్లాక్‌టవర్‌సెంటర్ , జ్యోతిరావు పూలే విగ్రహంవద్ద ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులలర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మహిళా సాధికారికతకు సావిత్రిబాయి పూలే నిదర్శనమని, ఎన్నో అవమానాలు , ఆటంకాలు ఎదుర్కొని మహిళ చదువుకోసం కృషి చేసిన మహోన్నతురాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు, నల్లగొండ వైస్ ఎంపిపి జిల్లపల్లి పరమేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్,పార్టీ నాయకులు అల్లి సుభాష్ యాదవ్, సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, పుట్ట కోటయ్య, చర్లపల్లి గౌతమ్,జింజిరాల గిరి, సైదులు, ఇరుగు శంకర్ ,దిలీప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల క్యాలెండర్ ఆవిష్కరణ

నల్లగొండ కల్చరల్,3జనవరి,ప్రభాతవార్త: న్యాయవాదులకు కోర్టు పనిదినాలు, సెలవులు,తదితర విషయాలు తెలిపేవిదంగా న్యాయవాదుల ప్యాకెట్ క్యాలెండర్‌ను తీర్చిద్దినట్టు ఆల్ ఇండియా న్యాయవాదుల సంఘం రాష్ట్ర కార్యదర్శి అనంతుల శంకరయ్య తెలిపారు. ఏఐఎల్‌యు ముద్రించిన ప్యాకెట్ క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ క్యాలెండర్ న్యాయవాదులకు ,కక్షిదారులకు, కోర్డు ఉద్యోగులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సంద యాదయ్య, ఏనుగుల వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మొద్దు శ్రీనివాస్‌రెడ్డి, న్యాయవాదులు పి. భీష్మాచారి,ఎన్. భీమార్జున్‌రెడనఇడ, మామిడి ప్రమీల, ఎం.ఆదిరెడ్డి, ఎం. బాలయ్య, ఎం. లెనిన్ బాబు, ఎన్, ప్రసన్నకుమార్, గాలి ప్రకాష్ పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టెక్నికల్ ఆఫీసర్స్



నల్లగొండ కలెక్టరేట్,3జనవరి,ప్రభాతవార్త: నల్లగొండ టెక్నికల్ ఆఫీసర్స్ ఇరిగేషన్; రాష్ట్ర టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్స్ ఉపాధ్యక్షులు రాజరత్నం జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఎన్‌జివోస్ ప్రెసిడెంట్ శ్రవణ్‌కుమార్ ఉన్నారు.

## సులభ పద్దతిలో విద్యాభోదన చేసేందుకే టిఎల్‌ఎం

శాలిగౌరారం, జనవరి 03 ప్రభాతవార్త విద్యార్థులకు సులభమైన పద్దతిలో భోదించేందుకు అర్ధమయ్యేందుకు టిఎల్‌ఎం ఉపయోగపడుతుందని జడ్పీటీసి ఎర్ర రణీలా పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మండల స్థాయి టిఎల్‌ఎం మేళాను ఆమె ప్రారంభించి మాట్లాడారు. భోదనాభ్యస ప్రక్రియలో ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు టిఎల్‌ఎం మేళాను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులకు సృజనాత్మకత ఉన్నప్పుడే విద్యార్థులకు అర్ధమయ్యే రీతిలో భోదించవచ్చున్నారు. టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌తో విద్యార్థులు తొందరగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. హాజరు శాతం మెరుగుపరిచేందుకు ఉపయోగపడుతుందన్నారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు నైపుణ్యాలను ప్రదర్శించి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌ను మేళాలో ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మామిడి తేజస్వి, సర్పంచ్ బట్ట హరిత వీరబాబు, నోడల్ ఆఫీసర్ సైదులు, మండల విద్యాధికారి నాగయ్య, ఎంపిడివో రేఖల లక్ష్మయ్య, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు వెంకటేశ్వర్లు, రమణమ్మ, మహబూబ్‌రెడ్డి, దాసరి శంకరయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కిట్స్‌లో సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు

కోదాడ రూరల్, జనవరి 03 ప్రభాతవార్త




స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే 192 జయంతిని ఘనంగా నిర్వహజంచారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినిలు మాట్లాడుతూ విద్యార్థినిలకు సావిత్రిభాయి పూలే జీవితంలోని ప్రతి ఘటన ఆదర్శమన్నారు. కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ మాట్లాడుతూ ఏ సౌకర్యాలు లేకుండా వ్యతిరేకత మాత్రమే ఉన్న పరిస్థితులను అధిగమించి తను చదువుకుని ఇతర మహిళలకు చదువు నేర్పిన సావిత్రిభాయి పూలేను ఆదర్శంగా తీసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పోతుగంటి నాగేశ్వరరావు, రాయపూడి సురేష్‌ల సహకారంతో విద్యార్థినిలకు జామపండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు

.

## ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి

కోదాడ టౌన్, జనవరి 03 ప్రభాతవార్త



సావిత్రి భాయి పూలే జయంతిని మంగళవారం బిఎస్పీ ఆధ్వర్యంలో స్థానిక రంగా థియేటర్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. సావిత్రి భాయి పూలేను మహిళలు ఆదర్శంగా తీసుకుని బాగా చదువుకుని సమాజంలో ఉన్న రుగ్మతలను రూపుమాపాలన్నారు. ఈ సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యరమళ్ల నాగయమణి, కొండా భీమయ్యగౌడ్, కందుకూరి ఉపేందర్, పిడమర్తి దశరథ, సాలె రామారావు, చింతల రమేష్, కంభంపాటి శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాడ్గులపల్లిలో బోధనాభ్యసన సామాగ్రి మేళా

మాడ్గులపల్లి, జనవరి 3 ప్రభాతవార్త: తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించడంతో నవసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందని జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ మోసిన్‌ఆలీ అన్నారు. మంగళవారం మాడ్గులపల్లి మండల కేంద్రంలో జరిగిన మండలస్థాయి బోధనాభ్యసన సామాగ్రి టిఎల్‌ఎం మేళా కార ్యక్రమాన్ని ఎంపిపి పోకల శ్రీవిద్య, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ మోసిల్ ఆలీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మోసిన్ ఆలీ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడంలో ఉపాధ్యాయుల పాత్ర అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో బలోపేతానికి ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య అందించడమే లక్ష్యంగా మన ఊరు మనబడి కార్యక్రమంలో ఆదరణకు నోచుకోని పాఠశాలల స్థితిగతులను మార్చి విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జితేందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు న ర్సి ంహనాయక్, లక్ష్మణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎల్‌ఎం మేళా

కొండమల్లేపల్లి,3జనవరి,ప్రభాతవార్త: కొంబమల్లేపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న మండల స్థాయి విద్యాబోధన అభ్యసన సామగ్రి మేళాను మంగళవారం కొండమల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిదంగా పిఆర్‌టియు టిఎస్, టిఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నూతన సంవత్స ర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మాతృనాయక్; ఎంపిడివో బాలరాజురెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు రమేష్, శ్రీరాములు, మంగ్యనాయక్; నాంగేద్రబాబు, కార్తీక్, విద్యార్థి సంఘం నాయకలు ఎండి.ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి

కొండమల్లేపల్లి,3జనవరి,ప్రభాతవార్త: ఆల్‌ఇండియా సమతా సైనిక్‌దళ్ నల్లగొండ శాఖ ఆద్వర్యంలో కొండమల్లేలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం సావిత్రిబాయి పూలే 192వ జయంతి వేడకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిమన్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ప్రేమ స్వరూపిణి , ఆధునిక విద్యద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతందని తన భర్త మహాత్మా జ్యోతిరావుపూలేతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను స్థాపించారని అన్నారు. మహిళల హక్కులకోసం, నూతన వ్యవస్థకోసం సమిష్టిగా పోరాటం చేశారని అన్నారు.స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళా ఉద్యమకారిణి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గంజి శ్రీనివాస్, అందుగుల లక్ష్మినారాయణ, ఆడెపు సతీష్, కొండమల్లేపల్లి మండల కన్వీనర్ గోపాల్, గుర్రంపోడ్ మండల కన్వీనర్ అందుగుల పరమేష్,అజయ్, సుదాకర్, తదితరులు పాల్గొన్నారు.శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్, ఆర్అండ్‌బి ఎస్ఈ నరసింహ,డిఈ బషీర్, ఏఈ దినేష్ తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులను పూర్తి చేయాలి



తిప్పర్తి,3జనవరి,ప్రభాతవార్త: నల్లగొండ పట్టణంలో జరుగుతున్నఅభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని మున్సి పల్ కమీషనర్ కెవి. రమణాచారి సంబందిత కాంట్రాక్టర్లు , అధికారులను ఆ దే శించారు. మున్సి పల్ సిబ్బందితో కలిసి పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. పాత బస్తీలోని మూతికుంట దోబితోపాటు కొండచెలిమిబావి,టైల్స్,ప్లాట్‌ఫాం పరిశీలించారు. మర్రిగూడ బైపాస్ వద్ద నిర్మిస్తున్నఫ్లైఓవర్ పనులు పరిశీలించి 45కోట్ల బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఫ్లైఓవర్ 2సంవత్స రాల్లో పట్టణ ప్రజలకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. కమీషనర్ వెంట ఏసిపి నాగిరెడ్డి,డిఈ అశోక్, వెంకన్న, నర్సి ంహారెడ్డి,జెపిఓ ఖాదర్ , శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్, ఆర్అండ్‌బి ఎస్ఈ నరసింహ,డిఈ బషీర్, ఏఈ దినేష్ ఉన్నారు.

# రెండవ విడత కంటివెలుగు విజయవంతం చేయాలి

## ప్రతీ ఒక్కరికి కళ్ల పరీక్షలు చేయాలి
## ఆరోగ్య శాఖ మంత్రి టి.హరీష్‌రావ

*భువనగిరి టౌన్, జనవరి 03 ప్రభాతవార్త :*

ప్రజా ప్రతినిధులు, అధికారల సహకార సమన్వయంతో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రతీ ఒక్కరికి కళ్ల పరీక్షలు, అవసరమైన చోట కళ్లద్దాలు, మందులు అందించాలని రా ష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి టి.హరీష్‌రావు తెలిపారు. మంగళవారం ఆయన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీష్‌రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, రాష్ట్ర పశు సంవర్ధక,మత్స్యశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్, రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిని ్సపల్ సెక్రెటరీ అరవింద్ కుమార్, ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ సుల్తానియా, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రిజ్వీ, రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషన్ శ్వేత, మున్సిపల్ పంచాయతీరాజ్ ఉన్నతాధికారులతో కలిసి శాసనసభ్యులు, జిల్లా పరిషత్ చైర్మన్లు, జిల్లా కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, మున్సిపల్ చైర్మన్లు, మున్సిపల్ కమీషనర్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ నెల 18న ప్రారంభమయ్యే రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంలో చేపడుతున్న ఏర్పాట్లను సమీక్షించారు. వివిద జిల్లాల నుండి మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్, మల్లారెడ్డి, సత్యవతి రాథోడ్, గంగుల కమలాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఒకటికి రెండుసార్లు ఆలోచన చేసి నిర్వహించిన ప్రజా సంక్షేమ కార్యక్రమమే కంటి వెలుగు కార్యక్రమమని తెలిపారు. ఈ నెల 18 నుండి రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజాప్రతినిదులు, అధికారులు సమన్వయ సహకారంతో విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. మొదటి విడత నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమం వరల్డ్ లార్జెస్ట్ ఐస్కీనింగ్ కార్యక్రమమని, ప్రపంచంలో ఎక్కడా ఎప్పుడు జరగని రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం గిన్నీస్ బుక్‌లో నమోదు అవుతుందని అన్నారు. రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంలో కోటి 54 లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించడం, 50 లక్షల మందికి ఉచితంగా కళ్లజోళ్లు అందించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. రీడింగ్, ప్రిస్కిప్షన్ అనే రెండు రకాల



కళ్లద్దాలు అందించడం జరుగుతుందని, రీడింగ్ గ్లాసుల కింద 30 లక్షల కల్లద్దాలు రేడిగా ఉన్నాయని, జిల్లాలకు చేర్చడం జరుగుతున్నదని, ప్రోగ్రాం ప్రారంభమయ్యేలోపు అందుబాటులో ఉంటాయని, గత కంటి వెలుగు కార్యక్రమం అనుభవాలను దృష్టిలో పెట్టుకుని పకడ్బందీ ఏర్పాట్లుతో పరీక్ష చేసిన రోజే రీడింగ్ గ్లాస్ కళ్లద్దాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రెండవ రకం ప్రిస్కిప్షన్ గ్లాసెస్ పరీక్షలు నిర్వహించిన 15 రోజులలో జిల్లాకు రావడం, తర్వాత ఒకవారంలో లబ్దిదారునికి అందించడం జరుగుతుందని, 20 లక్షల రీడింగ్ గ్లాసెస్ రెడీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా మంత్రులు అధ్యక్షతన జిల్లా స్థాయిలో ఈ నెల 12లోగా కంటి వెలుగు




సన్నహాక సమావేశాలు నిర్వహించుకోవాలని, ప్రతీ ఒక్క ప్రజాప్రతినిధికి ఇందులో బాగస్వామ్యం చేయాలని, ఏ రోజు ఏ గ్రామంలో ఎక్కడ పరీక్ష నిర్వహించే వివరాలను డ్యూల్ తయారు చేయాలని, అలాగే గ్రామస్థాయి, మండస్తాయిలో కూడా 12 తేదిలోగా సన్నాహక సమావేశాలు నిర్వహించుకోవాలని, గ్రామంలో ప్రతీ ఒక్కరికి కంటి వెలుగు కార్యక్రమం తెలిసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమం 8 నెలలు నిర్వహించడం జరిగిందని, కానీ ఈసారి రెండో విడత కంటిన్యూ కార్యక్రమం 100 రోజులలోపే పూర్తి చేయాలని ముఖ్యమ ంత్రి ఆదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లాలో చేపట్టే రెండవ విడత కంటివెలుగు కార్యక్రమంపై వివరించారు. జిల్లాలో 34 టీములు ఏర్పాటుతో 525 కేంద్రాలలో కంటి పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 8,80,199 మందికి కంటి పరీక్షలు నిర్వహించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ విప్ గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి, జిల్లా స్థానిక సంస్థల అదనపుల కలెక్టర్ దీపక్‌తివారి, మున్సిపల్ చైర్మన్లు, అధికారులు, మున్సిపల్ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలె 192వ జయంతి

*భువనగిరి టౌన్, జనవరి 03 ప్రభాతవార్త :*

ఆధునిక భారత చరిత్రలో ధృవతార, ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళ చైతన్య మూర్తి సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి ఫూలె జయంతి సందర్భంగా మంగళవారం భువనగిరి బిఆర్ఎస్ పార్టీ ఆచిత్రపటానికి పూలమాలే వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు, మార్కెట్ కమిటి చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్‌కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.బిసి సంక్షేమ సంఘం ఆద్వర్యంలో...సావిత్రిబాయి ఫూలె 192వ జయంతి సందర్భంగా బీసి సంక్షేమ సంఘం ఆద్వర్యంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రావుల రాజు అధ్యక్షతన జగదేవ్‌పూర్ చౌరస్తా జ్యోతిరావు ఫూలె విగ్రహం వద్ద జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి నరాల నిర్మల వెంకటస్వామి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తంగళ్లపల్లి రవికుమార్‌లు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు చదువు నేర్పిన మహనీయురాలు సావిత్రిబాయ్ ఫూలె అడుగుజాల్లో యువత పయనించాలని సూచించారు. మహనీయులు అనేక అవమానాలకు ఓర్చి సమానత సాధికారతకు పాటు పడితే నేడు సుఖంగా జీవిస్తున్నామని అన్నారు. యువత మహనీయుల బాటలో నడవాలని తెలిపారు. ఈ కార ్యక్రమంలో బట్టు రాంచంద్రయ్య, కొడారి వెంకటేశ్, బానోతు బాస్కర్, కుతాడి సురేష్, ఇటుకల దేవేందర్, ఎండి.కరీం, పావని, కూర వెంకటేశ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.ఎస్ఎఫ్ఐ ఆద్వర ్యంలో...సావిత్రిబాయి ఫెలూ అస్పృశ్యతను తొలగించాలని, మహిళలకు చదువు కావాలని పోరాటం చేసిన మహనీయురాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. మంగళవారం భువనగిరి జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆద్వర్యంలో టైమ్స్ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి ఫూలె 192వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి చింతల శివ, నాయకులు ఎంబడి సాయి, ఈర్ల కార్తీక్, అజయ్, బానోతు అనీల్, నెల్లిగొండ సాయి, వెంకట్, కళాశాల అద్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.బిజెపి ఆద్వర్యంలో..బిజెపి ఓబిసి మోర్చా పట్టణ శాఖ ఆద్వర్యంలో సావిత్రిబాయి ఫూలె జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు దుర్గపతి లక్ష్మినారాయణ గౌడ్, నాయకులు పాదరాజు ఉమాశంకర్‌రావు, మాయ దశరథ, చందా మహేందర్, రత్నపురం బలరాం, పట్నం కపిల్, రత్నపురం శ్రీశైలం, నల్లమాస వెంకటేశ్వర్లు, కొలిచేలిమ మల్లికార్జున్, కల్లూరి జహంగీర్, వీరెష్, పద్దెగాని శ్రీధర్, ఉడుత భాస్కర్, మెడి కోటేష్, కనుకుంట్ల రమేష్, నామోజు రాజుచారి, ఎర్రవెల్లి నాగరాజు, కుమ్మరి మల్లేష్, కడరి కృష్ణ తదిరతులు పాల్గొన్నారు.



## ఎస్సి,ఎస్టి అట్రాసిటి కేసులను త్వరితగతిన పరిష్కరించాలి




*భువనగిరి టౌన్, జనవరి 03 ప్రభాతవార్త :*

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సి,ఎస్టి అట్రాసిటి కేసులను త్వరితగతిన పరిష్కరించెందుకు రెవెన్యు మరియు పోలీస్ శాఖలు కృషి చేయాలని ప్రభుత్వ విప్ గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేవం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ మూడు నెలలకు సమావేశం నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని, కమిటీ సభ్యులకు ఎప్పటికప్పుడు సమాచారం అందజేస్తామని తెలిపారు. గ్రామాల్లో పౌరహక్కుల దినోత్సవం పట్ల చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సి న అవసరం ఉందన్నారు. అనంతరం ఎస్సి,ఎస్టి అత్యాచారాల నిరోధనకు ఎల్లవేళలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పౌర హక్కుల దినోత్సవం క్రమం తప్పకుండా షెడ్యుల్ ప్రకారం గ్రామాల్లో నిర్వహించాలని మరియు రెండు రోజుల ముందు సంబంది గ్రామాల్లో ప్రచారం నిర్వహించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం ఎస్సి,ఎస్టి కేసులగాను ఎక్స్‌గ్రేషియా రూ.70లక్షలు బాధితులకు ఆన్‌లైన్ ద్వారా అందజేయడం కోసం ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. ఈ సమావేశంలో మానిటరింగ్ కమిటీ సభ్యులు సిర్పంగి శివలింగం, బర్రె సుదర్శన్, కంచనపల్లి నర్సింగరావు, తిరుమలేష్, రాజన్‌నాయక్, బాస్కర్ గౌడ్, అదనపు కలెక్టర్ దీపక్‌తివారి, ఎస్సి కార్పోరేషన్ ఈడి శ్యాంసుందర్, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి యం.జయపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

*భువనగిరి టౌన్, జనవరి 03 (ప్రభాతవార్త) :*

భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయినీ, రచయిత్రి సావిత్రిబాయి పూలే 192వ జయంతిని మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సోమన సబిత, బండి జంగమ్మలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాటూరి జానమ్మ, గుర్రం రాజమణి, వడ్లకొండ భారతమ్మ, కందుల లింగమ్మ, ఇంట హేమలత, పైస పద్మ, వడ్లకొండ మాదవి, శ్యామల తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆధునిక భారత చరిత్రలో ధృవతార సావిత్రిబాయి పూలే అని వ్యవసాయ కార్మిక సంఘం రా ష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహా అన్నారు. మంగళవారం సావిత్రిబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.మురళి, శ్రీదేవి,



బి.నారాయణ, నాయకులు మునుకుంట్ల శ్రీనివాస్, ఎల్ఐసి నాయకులు ఏదునూరి మల్లేశం, డివైఎఫ్ఐ నాయకులు అబ్దుల్లాపురం వెంకటేశ్ తదితరులుపాల్గొన్నారు. అడ్డగూడూర్‌లో…అడ్డగూడూర్ మండల కేంద్రంలో బిసి రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 192వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ 18వ శతాబ్దంలోనే అనగారిన కులాల కోసం తన భర్త



జ్యోతిరావు పూలే ఆలోచనలకు తనతో సమాజం పట్ల వివక్షతపై తొలి మహిళా ఉపాధ్యాయురాలై మహిళల అభ్యున్నతి కోసం పాటుపడడం నేటి మహిళలు ఆదర్శంగా తీసుకుని రాణించాలని పిలుపునిచ్చారు. ఆమె జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా, వర్ధంతిని మహిళా దినోత్సవంగా



నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు నారబోయిన వెంకటేశం, తుప్పతి మత్స్యగిరి, నాగులపల్లి లక్ష్మణ్, సుత్తోజు అనంతచారి, శివరాత్రి వెంకటయ్య, తుప్పతి బిక్షం, గుజ్జ రమేష్, వెంకటాచారి, మాధవ్ తదితరులు పా ల్గొన్నారుమోత్కూర్‌లో…భారత దేశానికి మొదటి మహిళా ఉపాధ్యాయని స్త్రీ విద్య కోసం జీవితాన్ని అంకితం చేసిన సావిత్రిబాయి పూలే జీవితం ప్రతీ ఒక్కరికి స్ఫూర్తి దాయకమనిఎస్‌యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.వెంకటాచారి అన్నారు. మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కస్తూరిబా బాలికల విద్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మె చిత్రపటానికి పూమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.మమత, పి.ఉప్పలయ్య, మండల శాఖ అధ్యక్షులు బందారపు దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఏ.సత్తయ్య, జి.మల్లేశ శ్రీనివాసులు, అధికారిణి సిహెచ్ యాదమ్మ, ఉపాధ్యాయినీలు ఎం.సుజాత, సురేఖ, స్వేత తదిరతరులు పాల్గొన్నారుమోటకొండూర్‌లో..దేవ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 192వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు జ్యోతిబా పూలే బీసి బాలికల గురుకుల పాఠశాలలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘురాంరెడ్డి, ప్రధానోపాదాయురాలు జ్యోతి, ఉపాధ్యాయులు సత్యనారాయణ, ప్రభాకర్‌రెడ్డి, శ్రీదేవి, వినోద్‌కుమార్, నవనీత తదితరులు పాల్గొన్నారు.ఆత్మకూర్(ఎం)లో..భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి ఆధ్వర్యంలో కూడా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జన్నయికొడె నగేష్, మాజీ సర్పంచ్‌లు యాస లక్ష్మారెడ్డి, బీసు చందర్‌గౌడ్, యాస బుచ్చిరెడ్డి, బీసి రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్, నాయకులు రచ్చ గోవర్ధన్, కోరె బిక్షపతి, బొబ్బల లాలిరెడ్డి, పంజాల నర్సయ్య, పోతగాని మల్లేశం, కోరె మల్లేశం, ఎలిమినేటి మురళి, సత్యనారాయణ, శేఖర్ ఉన్నారు. బిజెపి నాయకులు దయ్యాల కుమారస్వామి, గజరాజు కాశీనాద్, నాతి బిక్షపతి గౌడ్, మజ్జిగ నరేష్, లోడి వెంకటయ్య, పరకాల రాంబాబు, శ్రీశైలం ఉన్నారు.

# అభివృద్ధే బిఆర్ఎస్ లక్ష్యం

*మోత్కూర్, జనవరి 03 (ప్రభాతవార్త) :*

తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే బిఆర్ఎస్ లక్ష్యమని అందుకు ఒక ఎమ్మెల్యేగా కట్టుబడి పనిచేస్తున్నానని తుంగతుర్తి ఎమ్మెల్యే గాధరి కిషోర్ కుమార్ అన్నారు. మోత్కూర్ మున్సిపాలిటి కేంద్రంలోని రెండవ వార్డులో సిసి రోడ్ల పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మోత్కూర్ పట్టణంలో సిసి రోడ్ల నిర్మాణం, రోడ్డు డివైడర్లు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆదర్శ మున్సిపాలిటీగా నిలబెడతానన్నారు. రూ.3 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం మున్సిపల్ సిబ్బందికి బట్టల పంపిణీ మరియు వైకుంఠ రథ ప్రారంభం చేశారు. వివిధ దినపత్రికలకు చెందిన క్యాలెండర్ ప్రతులను ఆవిష్కరించారు. అనంతరం నమస్తే తెలంగాణ రిపోర్టర్ గుంటి ఐలయ్య తండ్రి గుంటి రామనర్సయ్య ఇటీవల మరణించడంతో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యాక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రి



మేగారెడ్డి, వైస్ ఎంపిపి బుషిపాక లక్ష్మి, వైస్ చైర్మన్ బొల్లెపలి వెంకటయ్య, మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్, మార్కెట్ కమిటి చైర్మన్ కొనతం యాకూబ్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొండా సోంమల్లు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, పిఏసిఎస్ చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, కుమారస్వామి, గనగాని నర్సింహా, రజిత, టిఆర్ఎస్ నాయకులు మర్రి అనీల్, పరుశరాములు, తిరుమలేశ్, ఇంద్రజ్యోతి పాల్గొన్నారు.

# మరిపడిగలో క్యాలెండర్ ఆవిష్కరణ

*గుండాల, జనవరి 03 (ప్రభాతవార్త) :*

మండలంలోని మరిపడిగ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బీర్ల అయిలయ్య సారధ్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను స్థానిక కాంగ్రెస్ నేతలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎల్లంకి సోమిరెడ్డి, చంద్రగిరి రాజు, గూడెపు కుమార్, బూడిద ఉప్పలయ్య, కొలుకొండ కిష్టయ్య, కె.నర్సింహా, అనంతుల సోమయ్య, ఏ.రాంమూర్తి, బోయిని అయిలయ్య, దుంపల నాగరాజు, సింగారం రాజశేఖర్, వి.మహేష్, నాగరాజు, నవీన్, శ్రీను, ఉమేష్, సోమయ్య, బండారి నాగరాజు, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హిరేకర్ రమేష్ జన్మదిన వేడుకలు

*భువనగిరి టౌన్, జనవరి 03 (ప్రభాతవార్త) :*



భువనగిరి పట్టణానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ హిరేకర్ రమేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన మిత్రబృందం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ సుర్వి శ్రీనివాస్ గౌడ్, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు కుతాడి సురేష్, బిసి సంక్షేమ సంఘం జిల్లా అద్యక్షులు రావుల రాజు, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఇటుకల దేవేందర్, తెరాస యువజన విభాగం జిల్లా నాయకులు హిరేకర్ లాఖన్, వనం రాజు, ఎండి.కరీం, కనుకుంట్ల రమేష్ కోటి, బిచ్చాల అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలి

*భువనగిరి టౌన్, జనవరి 03 (ప్రభాతవార్త) :*



పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని మంగళవారం టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం డిఆర్ఓ భూపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ భువనగిరి పార్లమెంట్ అధ్యక్షులు రాము, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొల్కార్ సాయిరాం, చీరమ రమేష్‌బాబు, రాష్ట్ర నాయకులు సవిందర్ చౌహన్, మహ్మద్ షాకూర్, మోతె రాజిరెడ్డి, అమరేందర్, గణేష్, చౌట గణేష్, మన్నె సంజీవ్, బోగ సంతోష్, ధనుంజయ్ గౌడ్, శ్రీనివాస్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మ మహేష్‌కుమార్‌కు ఘన స్వాగతం పలికిన ప్రమోద్

*భువనగిరి టౌన్, జనవరి 03 (ప్రభాతవార్త) :*



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ యాదగిరిగుట్ట దర్శనానికి వెళ్తున్న సందర్భంగా భువనగిరి పట్టణ బైపాస్ రోడ్డు దీప్తి హోటల్‌లో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్లు పడిగెల రేణుక ప్రదీప్, ఈరపాక నర్సింహా, కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ మజార్ పాషా, దర్గాయి హరిప్రసాద్, మంగ ప్రవీణ్, ముత్యాల మనోజ్, ఎనగండ్ల సుధాకర్, సురేష్, దయ్యాల శ్రీశైలం, సర్పంచ్‌లు ఎలిమినేటి కృష్ణారెడ్డి, భిక్షు నాయక్, ఎంపిటిసిలు పాశం శివానంద్, మోహన్ నాయక్, సిరిపంగ చందు, దర్గాయి దేవేందర్, సాల్వేరు ఉపేందర్, వడిచర్ల శరత్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మకుమారి రాజయోగవిదానం అబ్బుతం

## భారత రాష్ట్ర ద్రౌపది ముర్ము

**బీబీనగర్, జనవరి 03 ప్రభాతవార్త :**

బ్రహ్మకుమారి సంస్థలు నేర్పుతున్న రాజయోగ విదానం అబ్బుతమైన విలువలు చూపిస్తుందని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం మహదేవ్‌పూర్ గ్రామంలో బాగ్యవిదాత భవన్‌లోని బ్రహ్మకుమారి సైలెన్స్ రీట్రీట్ సెంటర్‌ను రాజస్థాన్ మౌంటబు నుండి వర్చువల్ విదానంలో రాష్ట్రపతి ప్రారంభించారు. రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ ఉద్గాటన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ ఆద్యాత్మికత ద్వారా మనసు స్వచ్ఛంగా, ఆరోగ్యంగా మారుతుందని, తద్వారా వాతావరణం కూడా శక్తివంతంగా అవుతుందన్నారు. ప్రతీ గ్రామానికి శాంతి ఆనందాలను తీసుకెళ్లగలగాలని బ్రమ్మకుమారి సంస్థలు అంకిత భావంతో చేసే సమాజిక సేవలు నిర్వహించాలనే సంకల్పంతో త్వరలోనే సాకారం కాబోతుందన్నారు. ప్రపంచ శాంతికోసం భారత ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందన్నారు. ప్రజల్లో ఆద్యాత్మిక భావన జాగృతి అవుతుందని పేర్కొన్నారు. కరోనా నేపద్యంలో ప్రపంచ దేశాలకు భారత దేశం ఆదర్శంగా నిలించిందన్నారు. మానసిక ప్రశాంతతకు కేరాఫ్‌గా బ్రహ్మకుమారి నిలయం కేంద్రాలు నిలుస్తున్నాయని అన్నారు. బ్రమ్మకుమారి సైలెన్స్ రీట్రీట్ కేంద్రాలు మానసిక ప్రశాంతతను పెంపొందించడమే కాకుండా మనుషుల్లో ఆద్యాత్మిక భావాలను పెంపొందిస్తున్నాయని తెలిపారు. ప్రపంచ స్థాయిలో పర్యావరణనాన్ని కాపాడుకోవాలని అన్నారు. గవర్నర్ తమళిసై






సౌందర్‌రాజన్ మాట్లాడుతూ బ్రహ్మకురీస్ మ్యూజియం వసుదైవ కుటుంబాన్ని ప్రతిబింబించేలా కుటుంబ సంబందాల గొప్పతనాన్ని వివరించే విధంగా ఉన్నాయన్నారు. మెడిటేషన్ ద్వారా మానసిక మార్పుల కోసం చక్కని మెలికలు నేర్పిస్తున్నారన్నారు. మనసును స్వచ్ఛంగా ఉంచుకోవడం మనసుకు ఆద్యాత్మిక శక్తితో పరివర్తన చేయడం ద్వారా ఎలాంటి పరిస్థితులైన ఆదుర్కొవచ్చాన్నారు. బ్రహ్మకుమారి సంస్థలు ప్రజల్లో శాంతి కలిగించే కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. నిశబ్దం అనేది ఒక పవర్‌ఫుల్ ఆయుదమని అన్నారు. రీట్రిట్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన దృశ్యాలను తాను తిలకించానని ఒకచోట పులి, ఆవు బొమ్మలను ఏర్పాటు చేసి అది నీళ్లు తాగే దృశ్యం తననెంతో ఆకట్టుకుందని మనుషుల్లో ఒక మంచి భావన కలిగించేందుకు ఏర్పాటు చేసిన ఆ దృశ్యం ద్వారా శాంతి సందేశాన్ని అందించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏయిమ్స్ డైరెక్టర్ వికాస్ బాటియా, బ్రహ్మకుమారీస్ ప్రధాన చీఫ్ అడ్మినిస్ట్రేషన్ దాది రథన్ మోహిని, జైంట్ అడ్మినిస్ట్రేషన్ సంతోష్ దిది, డిల్లీ ఓం శాంతి రిట్రీట్ సెంటర్ డైరెక్టర్ ఆశ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడీషనల్ కలెక్టర్ ఎం.వి భూపాల్‌రెడ్డి, డిసిపి నారాయణరెడ్డి, ఎంపిపి యర్కల సుధాకర్ గౌడ్, జెడ్పిటిసిగోలి ప్రనితా పింగల్‌రెడ్డి, ఎంపిటిసి బీమ్లా నాయక్, సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల, ఎన్సిబిసి మాజి చైర్మన్ జస్టీస్ వి.ఈశ్వరయ్య, రీట్రీట్ సెంటర్ ఎస్సార్ బికె రాహుల్, సునీత, వై.బాబ్జి, సరళ, సోమ్, కుల్దీప్, సవిత, శకుంతల, మంజు, సరోజ్, సుధా, నిర్మల, సరళ, రజిని, పుష్ప, లక్ష్మి, శేఖర్

గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అంతర్గత సామర్ధ్యాన్ని వెలికితీయాలి

**మోత్కూర్, జనవరి 03 ప్రభాతవార్త :**

మోత్కూర్ ఎంపిపిఎస్ పాఠశాలలో మండలస్థాయి ఎఫ్ఎల్ఎన్‌టిఎల్ఎం మేళాను తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిఎల్ఎం స్టాల్స్‌ను పరిశీలించి విద్యార్థులు అంతర్గత సామర్ధ్యాన్ని వెలికి తీస్తాయని, విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు టిఎల్ఎం దోహదం చేస్తాయన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల నుండి తెలుగు, ఆంగ్లం, గణిత టిఎల్ఎంలు చక్కగా తయారు చేసి ప్రదర్శించారని ప్రశంసించారు. బహుళ తరగతి భోదన సన్నివేశాల్లో టిఎల్ఎం ఉపాద్యాయులకు సహాయకారిగా ఉండగలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రమ్మ, మండల విద్యాధికారి వి.శ్రీధర్, టిఎల్ఎం నోడల్ అధికారి మన్నె అగ్గిరాములు, ప్రధానోపాద్యాయులు టి.అంజయ్య, ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, ఆర్.రవీందర్‌రెడ్డి, పి.సుధాకర్, వివిద పాఠశాలల ఉపాద్యాయినీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణి

**గుండాల, జనవరి 03 ప్రభాతవార్త :**



మండలంలోని అనంతారం గ్రామంలో ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై వైద్యసేవలు పొందుతున్న ఆది బోజరాజు కుమార్తె అనూష వైద్య సేవల నిమిత్తం రూ.2 లక్షలు విలువచేసే ఎల్‌ఓసి చెక్కును స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునితామహేందర్ సహకారంతో స్థానిక నేతలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు బొంగు శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ నిలువనీడలేని నిరుపేదలను ఆపదకాలంలో అక్కున చేర్చుకోవడానికి స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతీసుకుని వైద్య సహాయం నిమిత్తం లక్ష్యల రూపాయలు విలువ చేసే ఎల్‌ఓసి చెక్కులను అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమ్మరికుంట్ల రవీందర్, ఎండి.అమీద్, బోజరాజు తదితరులు

## నూతన వ్యవసాయ మార్కెట్ కమిటి ఏర్పాటు చేయాలి

**మోటకొండూర్, జనవరి 03 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటి ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమె ్మల్యే గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి హైదరాబాద్‌లోని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డిని కలిసి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పాటుకు కావాల్సిన ప్రతిపాధనలను మంగళవారం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించి మంజూరుకు మంత్రి హామి ఇచ్చినట్లు ప్రభుత్వ విప్ గొంగిడి సునితామహేందర్‌రెడ్డి తెలిపారు.

## పోతురెడ్డిపల్లి సర్పంచ్‌కు అవార్డు

**ఆత్మకూర్(ఎం), జనవరి 03 ప్రభాతవార్త :**

సావిత్రిబాయి ఫూలె జయంతి సందర్భంగా మండలంలోని పోతురెడ్డిపల్లి సర్పంచ్ గనగాని మాదవి మల్లేశం గౌడ్‌కు సావిత్రిబాయి ఫూలె రాష్ట్ర స్థాయి



అవార్డును హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో బిసి కమీషన్ చైర్మన్ వకలాబరం కృష్ణమోహన్‌రావు, బిసి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం గౌడ్‌లు అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, కోతి కిషోర్ గౌడ్, మణిమంజరి, గనగాని మల్లేశం గౌడ్, బత్తిని రాజు, గనగాని నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## తండ లక్ష్మికి ఘన నివాళులు

**మోటకొండూర్, జనవరి 03 ప్రభాతవార్త :**

మండల కేంద్రానికి చెందిన తండ నారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తండ పాండురంగయ్య గౌడ్ మాతృమూర్తి తండ లక్ష్మి మరణించడంతో ఆమె మృదేహానికి బిజిపి రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పారీ ్ట ఇంచార్జ్ బీర్ల అయిలయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆమె మృతిపట్ల ప్రగాడ సానుబూతి తెలిపారు.

## కడుపు నొప్పి బరించలేక వృద్ధుడు ఆత్మహత్య

**అడ్డగూడూర్, జనవరి 03 ప్రభాతవార్త :**



మండలంలోని ఆవాస గ్రామమైన మంగమ్మగూడెంలో 80 సంవత్సరాల వయస్సుగల వృద్ధుడు కడారి పెద్ద వీరయ్యకొన్ని రోజుల నుండి కడుపునొప్పితో బాధపడుతున్నాడు. ఎన్నిసార్లు చికిత్స చేయించుకున్నప్పటికీ నయం కాకపోవడంతో మనస్తాపానికి గురై సోమవారం రాత్రి తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు వీరయ ్య కనిపించకపోవడంతో చుట్టుపక్కలా వెతికినా ఎలాంటి సమాచారం దొరక్క పోవడంతో పొలం వద్ద ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసిందని తెలిపారు. ఈ విషయంపట్ల అడ్డగూడూర్ ఎస్సై జి.ఉదయ్ కిరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## కెటిఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

**మట్టంపల్లి జనవరి 3 ప్రభాతవార్త**

ఈ నెల 6న హుజూర్‌నగర్‌లో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు చేయనున్న రాష్ట్ర మంత్రి కల ్వకుంట ్ల తారకరామారావు సభను విజయవంతం చేయాలని మంగళవారం మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండలకేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, గ్రామసర ్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలుపొందిన నాటి నుండి శానంపూడిసైదిరెడ్డి హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందని, వేల కోట్లతో నియోజక వర్గాన్ని అభివృద్ధిలో ముందుంచారని, శంకుస్థాపనలకు విచే ్చయుచున్న మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పర్యటనను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ముడావత్ కొండానాయక్, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పిండిప్రోలు రామచంద్రయ్య, మన్నెం శేషిరెడ్డి, వంగవీటి రామారావు, సురేష్ తదదితరులున్నారు.

## మంత్రి కెటిఆర్ హుజూర్‌నగర్ పర్యటనను విజయవంతం చేయాలి

చింతలపాలెం జనవరి 3 (ప్రభాతవార్త



రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కెటిఆర్ హుజూర్‌నగర్ పర్యటనను విజయవంతం చేయాలని మండలపార్టీ అధ్యక్షుడు మ ధిర సత్యనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో అన్ని గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులతో, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి కెటిఆర్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు. ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు ఈనెల 6న శుక్రవారం విచ్చేయుచున్నారన్నారు. అన్ని గ్రామాల నుండి భారీ ఎత్తున ప్రజలు ఈ పర్యటనలో పాల్గొనాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కెటిఆర్ పర్యటనలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కా ర్యక్రమంలో ఎంపిపి కొత్తమద్ది వెంకటరెడ్డి, వైస్ ఎంపిపి పొల్నేడి శ్రీనివాసరావు, డిసిసిబి డైరెక్టర్ రంగాచారి, నా యకులు అమీర్‌సాబ్, మతీన్, మోహన్‌రెడ్డి, ఎంపిటిసి చింతరెడ్డి సైదిరెడ్డి, పవ్వుజాన్, ఆంజనేయులు, నర్సింహరాజు, గని, వెంకటరంగారెడ్డి, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ విద్య కోసం పోరాడిన సంఘ సంస్కర్త సావిత్రిపూలే

నేరేడుచర్లరూరల్ జనవరి 3 (ప్రభాతవార్త

స్త్రీ విద్య కోసం ఉద్యమించి పోరాడిన సంఘ సంస ్కర్త సావిత్రిభాయి పూలే అని సూర్యపేట జిల్లా డిఈవో అశోక్ అన్నారు. నేరేడుచర్ల మండలం కల్లూరులో టిఎస్‌యుటిఎఫ్ ఆహ్వానంపై అతిథిగా విచ్చేసి సావిత్రిభాయి పూలే చి త్రపటానికి పూలమాలలువేసి స్త్రీవిద్య వ్యాప్తికోసం ఆమె చేసిన పోరాటాన్ని కొనియాడారు. కల్లూరు ప్రాథమికపాఠ శాలలో జరుగుతున్న మన ఊరు, మన బడి పనులను పరిశీలించి నాణ్యతతో పనులు త్వరగా చేయాలని అన్నారు. దాచారం గ్రామంలోని ఉన్నతపాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్నిపెంచే విధంగా ఉపాధ్యా యు లు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సర్పంచ్ పల్లెపంగు నాగరాజు, ఎంఈవో చత్రునాయక్, టిఎస్‌యుటిఫ్ జిల్లా ప్రధాన కార ్యదర్శి సిరికొండ అనిల్‌కుమార్, మండల నోడల్ ఆఫీసర్ సైదానాయక్, ప్రధానోపాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అక్కయ్యబాబు, పరమేశం, మాధవి, మజీదాబేగం, వెంకటేశ్వర్లు, జైహింద్, శేఖర్, నర్సింహారావు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలి

మిర్యాలగూడ అర్బన్, జనవరి 3 (ప్రభాతవార్త



మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల బాలుర గురుకుల పాఠశాలకు సొంత భవనం ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ అధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ భాస ్కర్‌రావుకు స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలకేంద్రంలోని ప్రభుత్వ భూములు అక్రమాలకు గురవుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని, అక్రమాలను అరికట్టి అవసరమున్న చోట అయా స్థలాలో గురుకుల పాఠశాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. ఆయన వెంట సైదానాయక్, ఉపేందర్, హేమంత్‌లున్నారు. అదనపు కలెక్టర్‌కు స్వాగతం: మిర్యాలగూడ ఆర్డీఓ కార్యాలయానికి విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్ భాస ్కర్‌రావుకు మంగళవారం ఆర్డీఓ చెన్నయ్య అధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమొక్క, జూట్ సంచిని అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎఓ రాధ, డిఐ బాలాజీనాయక్, హాజీ, సిబ్బంది జమాల్, సుహాసిని, మమతలున్నారు.

# పోలీస్ స్టేషన్ ముందు మృతదేహంతో గ్రామస్తుల ధర్నా

### పోలీసుల వేధింపులే కారణమంటూ ఆరోపణ

పాలకవీడు, జనవరి 03 (ప్రభాతవార్త

పోలీసుల వేధింపులకు గురి చేస్తున్నారంటూ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని గుండ్లపహాడ్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. తన కుమారుడి మృతికి పోలీసులే కారణమంటూ మృతుని తల్లి, బంధువులు, గ్రామస్తులు పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. మృతుడి తల్లి కథనం ప్రకారం మండలంలోని గుండ్లపహాడ్ గ్రామానికి చెందిన నాగుల్‌మీరా డిసెంబర్ 31న అర్ధరాత్రి పాలకవీడు వద్ద ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో మండల కేంద్రానికి చెందిన పగడాల జ్యోతిబసు తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని కామినేని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతడు ఐసీయులో చికిత్స పొందుతున్నాడు. కాగా ప్రమాదం జరగడానికి కారణం నువ్వే అంటూ పోలీసులు తన కుమారుడిని స్టేషన్‌కు తీసుకెళ్లి వేధించారని ఆమె ఆరోపించారు. కొందరు స్టేషన్‌లో తన కుమారుడిని బెదిరింపులకు గురి చేశారన్నారు. తన కుమారుడి చావుకు బెదిరింపులే కారణమని ఆమె ఫిర్యాధులో పేర్కొన్నారు. ప్రమాదం జరిగినప్పటి నుండి పలుమార్లు స్టేషన్‌కు పిలిపించి వేధించడం వలనే



ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆమె తెలిపారు. పోలీస్ స్టేషన్ ముందు సుమారు నాలుగు గంటల పాటు మృతదేహంతో ధర్నా నిర్వహించారు. ఎహుజూర్‌నగర్ సిఐ రామలింగారెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పిలిపించి మాట్లాడినా ఫలితం లేకపోవడంతో కోదాడ డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి స్టేషన్‌కు చేరుకుని బలవంతంగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజూర్‌నగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి: ఎమ్మెల్యే

మిర్యాలగూడ క్రైం,జనవరి 3 (ప్రభాతవార్త

వివిధ యాజమాన్యాల కింద పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస ్కర్‌రావు అన్నారు. మంగళవారం స్థానిక రైతువేదికలో ఏర్పాటు చేసిన మండలస్థాయి టిఎల్ఎం మేళాను ఆయన అగ్రోస్ ఇండ్రస్ట్రీస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా సెక్టోరియల్ అధికారి వంగూరి వీరయ్య, ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు-మనబడి ప్రణాళిక కింద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల కల్పన, ఇతరాత్ర అవసరాల కొరకు రూ.7వేల 300కోట్లు కేటాయించిందని, అయా పనులు వివిధస్థాయిలో యుద్ధప్రాతిపదికన జరుగుతున్నట్లు తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను పటిష్టపరిచి అంగట్ల మాధ్యమంలోనే విద్యనందించేందుకు ఉపాధ్యాయులు వృత్తినైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం టిఎల్ఎం మేళాలో ఉపాధ్యాయులు రూపొందించిన అభ్యసన సామాగ్రిని పరిశీలించారు. ఉత్తమ ప్రతిభకనబర్చిన ఉపాధ్యాయులకు జ్ఞాపికలతో పాటు రూ.50వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ



బాలాజీనాయక్, ప్రధానోపాధ్యాయులు కోల శ్రీనివాస్, రాఘవేంద్రప్రసాద్, తిరుపతినాయక్, నర్సిరెడ్డి, వెంకట్‌రెడ్డి, రిసోర్స్‌పర్సన్లు బాలు, వెంకట్‌రెడ్డి, నాయిని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం: విద్యార్థులకు బోధనతో పాటు కృత్యాధార వస్తువుల ద్వారా బోధించడంతో సత్ఫలితాలు పొందవచ్చునని ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల విద్యాశాఖ అధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన టిఎల్ఎం మేళాను ఎంపిపి అనుముల పాండమ్మ, ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, ఎంఇఓ బాలాజీనాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఉపాధ్యాయులు విద్యాబోధనకు వినియోగించే వివిధ రకాల కృత్యాధార వస్తువులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి లావూరి వెంకన్న, ప్రధానోపాధ్యాయులు కర్నాటి వెంకటేశ్వర్లు, గోపినాయక్, ఉమ్మడి సైదిరెడ్డి, లక్ష్మయ్య, ఉపాధ్యాయులు చిర్ర మల్లయ్యయాదవ్, విష్ణుకుమార్, మధుకుమార్, వెంకన్నయాదవ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయిపూలే

త్రిపురారం,జనవరి 3 (ప్రభాతవార్త

ఉపాధ్యాయినీ, రచయిత్రి, విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని, నమ్మి తన భర్త జ్యోతిరావుపూలేతో కలిసి బాలికల విద్య కొరకు మొట్టమొదటిసారిగా పాఠశాలను ఏర్పాటు చేసి సంఘసంస ్కరకర్త, త్యాగశీలి సావిత్రిబాయిపూలే అని ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పూలే 192వ జయంతి వేడుకలను ఎంపిపి అనుముల పాండమ్మ, మార్కెట్‌కమిటి చైర్మన్ మర్ల చంద్రారెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అదే విధంగా మండలంలోని లిటిల్‌ఫ్లవర్, స్టాన్‌ఫర్డ్, అల్ఫా పాఠశాలలతో పాటు కెజిబివి, అదర్శ పాఠశాలలతో పాటు వివిధ పాఠశాలలో సావిత్రిబాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నరేందర్, ప్రధానోపాధ్యాయులు కర్నాటి వెంకటేశ్వర్లు, లావూరి వెంకన్న, సర్నాల వెంకన్నయాదవ్, కిశోర్‌నాయక్, చలాల్ల రవికుమార్‌యాదవ్, పూలిజాల విష్ణుకుమార్, చిర్ర మల్లయ్యయాదవ్, కందిమళ్ల దామోదర్, సలీం తదితరులు పాల్గొన్నారు.



బిసి ఉద్యోగుల అధ్వర్యంలో..

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంఘసంస ్కర్త మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అక్షరానే అయుధంగా చేసుకొని బాలికల విద్య కొరకు మొదటిసారిగా పాఠశాలను ఏర్పాటు చేసిన త్యాగశీలి సావిత్రిబాయిపూలే అని రాష్ట్ర బిసి ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి సర్నాల వెంకన్నయాదవ్ అన్నారు. సావిత్రిబాయిపూలే 192వ జయంతి సందర్భంగా అమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అనుముల పాండమ్మ, ఉపాధ్యాయులు కె.వెంకటేశ్వర్లు, ఎల్.వెంకన్న, సైదిరెడ్డి, రాంనరస్సయ్య, విష్ణుకుమార్, మధుమోహన్, లక్ష్మమ్మ, సరస్వతి, హరిప్రియమన్నారు.

## చంద్రారెడ్డికి ఘన సన్మానం

త్రిపురారం, జనవరి 3 (ప్రభాతవార్త

నిడమనూరు మార్కెట్ కమిటి నూతన చైర్మన్‌గాఎంపికైన మండలకేంద్రానికి చెందిన మర్ల చంద్రారెడ్డిని మంగళవారం ఆయన స్వగృహంలోట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి బొకెను అందజేసి శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు కుటుంబానికి చెందిన చంద్రారెడ్డి చైర్మన్‌గా ఎంపిక కావడం పట్ల రైతులకు న్యాయం జరుగుతుందని, వరసగా రెండోసారి చైర్మన్ పదవి మండలానికి రావడం హర్షనీయమన్నారు. ఆయన వెంట టిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు నరేందర్, ఫామోజు వెంకటాచారి,డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాంనాయక్, సర్పంచ్ సుశీల్‌నాయక్, నాయకులు బొలిశెట్టి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, జయరాంనాయక్‌లున్నారు.



# సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలె

<u>చండూరు,3జనవరి,ప్రభాతవార్త :</u>

సంఘసంస్కర్త నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతిరావ్ పూలె సతీమణి సావిత్రిబాయి పూలె ప్రముఖ సంఘ సేవకురాలిగా గుర్తింపు పొందటమే కాకుండా దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా నిలిచింది. 1831 జనవరి 3న జన్మించిన సావిత్రిబాయి పూలె 1860 సంవత్స రంలో వితంతువులకు శిరోముండనం చేయబోమంటూ క్షురకులచేత ఆమె సమ్మె చేయించడమే కాకుండా 1873లో సత్యశోధక్ సమాజ్ అనే సామాజిక, ఆధ్యాత్మిక సంస్థను ప్రారంభించింది. ఇందులో పురోహితులు లేకండా శుభకార్యాలు నిర్వహించే విధానాన్నిఆమె ప్రారంభించింది. 1868నుండి సావిత్రిబాయి అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాటం చేశారు. దేశంలో తీవ్ర దుర్భిక్షం ఏర్పడినప్పుడు 1870లో,1996లో పూలే దంపతులు చేసిన కృషి అనన్య సమాన్యం. 2వేలమంది అనాథబాలలను అక్కునచేర్చుకుని తమ పాఠశాలల్లో చేర్పించి మద్యాహ్న భోజనవిధానాన్ని ప్రారంభించారు. 1854లోనే సావిత్రిబాయి పూలే తన కవితా సంపుటి కావ్యపూలెను ప్రచురించింది. 1891లో పావన కాశి సుబోధ్ రత్నాకర్‌ను ప్రచురించింది. జ్యోతిరావ్ పూలె 1890 నవంబర్ 28న మరణించడంతో సావిత్రిబాయి అంతులేని దుఖసాగరంలో మునిగింది. తన పూలె చితికి తానే స్వయంగా నిప్పు పెట్టి కొత్త సాంప్రదాయానికి తెరలేపారు. అనాథ మహిళలు,వితంతువులకు సావిత్రిబాయిపురుళ్లు పోస్తుండగా ఒక మహిళ తన బిడ్డను సావిత్రిబాయి పూలె వద్ద వదిలేసి వెళ్లడంతో ఆబిడ్డను అక్కున చేర్చుకుని యశ్వంత్‌గా నామకణ చేసి కన్నబిడ్డగా పెంచుకున్నది. 1897లో ప్లేగు వ్యాది పూనే నగరాన్ని వణికించింది. జనమంతా అడవుల్లోకి పారిపోయారు. ఐనా సవిత్రిబాయి కొడుకు యశ్వంత్‌తో కలిసి వ్యాధిగ్రస్తులకు సేవచేశారు. మహారాష్ట్రలో కరువు ప్లేగు వ్యాది కారణంగా ధళితులు తీవ్ర ఇబ్బందులు పడగా వారికోసం జోలెపట్టి విరాళాలు సేకరించి ఆర్థిక సహాయం అందించారు. ప్లేగు వ్యాధిసోకిన మాంగులాంటి ధళిత కులానికి చెందిన చిన్న పిల్లలను తన చంకనవేసుకుని చికిత్స చేసి కాపాడింది. చివరికి ఆప్లేగువ్యాధే ఆమకే సోకి మార్చి10,1897లో మరణించింది. ఆమె దత్త పుత్రుడు యశ్వంత్ అంత్యక్రియలు జరిపించాడు.1997లో భారత ప్రభుత్వం సావిత్రిబాయి పూలె జ్ఞాపకార్థం తపాల బిల్లను విడుదల చేసింది. భారత దేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాద్యాయురాలిగా,పీడిత ప్రజల సమస్యలు పరిష్కరించిన సంఘ సంస్కర్తగా స్త్రీలకు విద్యను అందించిన ఉపాద్యాయురాలిగా బహుజనులకు అండగా నిలిచిన మహోన్నత వ్యక్తిగా జ్యోతిరావ్‌పూలే ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు.

# మంత్రి కెటిఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

<u>హుజూర్‌నగర్ జనవరి 3 ప్రభాతవార్త</u>

ఈనెల 6న రాష్ట్ర బిఆర్‌ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ ఐటి, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డిల హుజూర్‌నగర్ నియోజకవర్గ పర్యటనను విజయవం తం చేయాలని జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి పిలుపునిచా ్చరు. మంగళవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆదేశా ల మేరకు హుజూర్‌నగర్ మండల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు ముడెం గోపిరెడ్డి అధ్యక్షతన హుజూర్‌నగర్ మండల పార్ ీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాలుగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలను మంత్రి జగదీశ్వర్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే సైదిరెడ్డి పరిష్కరించారన్నారు. హుజూర్‌నగర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి విచ్చేస్తున్న మ ంత్రి కెటిఆర్ పర్యటనను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ నబీ, సర్పంచ్‌లు అంజిరెడ్డి, సైదులు, సైదేశ్వరరావు,ఎంపిటిసి రాజారావు, రైతు సమ న్వయ సమితి సభ్యులు వీరభద్రరావు, పిఏసిఎస్ చైర మ్‌న్ అన్నెం



శౌరెడ్డి, మండల నాయకులురామయ్య, లింగారెడ్డి, నర్సి ంహారావు, సుందరయ్య, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు,హుస్సే న్, గుండు సైదులు, ము జీబ్, కృష్ణమోహన్, శ్రీను, నాగేశ్వరరావు, భిక్షం, హనుమారెడ్డి, మున్నీర్, జానిమియా తదితరులు పాల్గొన్నారు.

# మా భూములు ఇయ్యమంటున్న రైతులు

## - భూములు పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

<u>దామరచర్ల జనవరి 3 ప్రభాతవార్త</u>

యాదాద్రి ధర్మల్ పవర్ ప్లాంట్ కోసం విలువైన తమ భూములు అప్పగించామని, ఇకపై అదనంగా భూములు ఇయ్యమంటూ రైతులు తేల్చిచెప్పిన సంఘటన మండలంలోని తిమ్మాపురంలో చోటు చేసుకుంది. మంగళవారం మండలంలోని తిమ్మాపురం, పుట్టలగడ్డ, కపూర్‌తండా శివారులోని భూములను పరిశీలించేందుకు వచ్చిన అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, ఆర్డీవో చెన ్నయ ్యలకు రైతులు తమ గోడు వెలిబుచా ్చరు. యాదాద్రి ధర ్మల్ పవర్‌ప్రాజెక్ట్ నిర్మాణం కోసం చేపట్టిన భూసేకరణలో పచ్చదనం కోసం 1084 ఎకరాలు అదనంగా సేకరించారు. సర్వే.నెం.190లో కొన్ని భూములు మాత్రమే సేకరించిన ప్రభుత ్వం, జెన్‌కో అధికారులు అక్కడి వరకే హద్దులు కూడా ఏరా ్పటు చేయడం జరిగింది. గత నెలలో ప్లాంట్ పరిశీలించేందుకు ముఖ ్యమంత్రి కెసిఆర్ వచ్చిన సందర్భంగా సోలార్ విద్యుత్ కోసం అదనంగా కొంత భూమిని తీసుకోవాలంటూ అధికారులను ఆదేశించారు. ఇదే సందర్భంలో కొంత మందికి పరిహారం అందలేదంటూ ప్రజాప్రతినిధులు ఆయన దృష్టికి తీసుకుపోగా వెంటనే పరిశీలించాలంటూ అధికారులను ఆదేశించారు. వాటి అమలులో భాగంగా భూసేకరణ చేసేందుకు ఆయా భూములను పరిశీలించేందు కు వచ్చిన అధికారుల బృందానికి రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్లాంట్ నిర్మాణంకోసం విలువైన తమ భూములు ఇవ్వడమే కాకుండా రెండు గ్రామాలు పూర్తిగా ఖాళీ అయిన పరిస్తితి నెలకొందని,ప్రస్తుత బహిరంగ మార్కెట్‌లో ఎకరానికి రూ.40, 50 లక్షలు డిమాండ్ పలుకుతుండగా ప్రభుత్వం ఇచ్చే అరకొర పరిహారం తమకు ఏ మాత్రం సరిపోదంటూ కలెక్టర్‌కు వివరించారు. మరో రెండు రోజులలో సర్వే బృందాలు వస్తాయని,అ దనపు కలెక్టర్ తెలపగా తమకు 15 రోజులైనా టైం కావాలంటూ రైతులు కోరారు.ఈ కార్యక్రమంలో ఇంఛార్జ్ తహసిల్దార్ ఖాదర్, ఆర్ఐ సతీష్ తదితరులునా ్నరు.



# ఎంపి ఉత్తమ్‌ను కలిసిన గౌడ సొసైటి చైర్మన్ కృష్ణ

<u>హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 3 ప్రభాతవార్త</u>



పట్టణ గౌడసొసైటి సమస్యలు పరిష్కరించాలని పట్టణ గౌడ సొసైటి అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణ అన్నారు. మం గళవారం పట్టణంలోని ఎంపి కార్యాలయంలో నల్ ్గ ొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గౌడ సంఘ సమస్యలను ఎంపికి వివరించారు. సమస్య ల పట్ల సానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కరిస్తానని ఉత్తమ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి

<u>దామరచర్ల జనవరి 3 ప్రభాతవార్త</u>

మండలంలోనిస్తానిక గిరిజన గురుకలు పాఠశాలలో ఎస్‌ఎఫ్‌ఐ మండల కమిటి ఆధ్వర ్యంలో మంగళవారం సావిత్రి భాయిపూలే 192వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. దేశంలోనే మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలిగా, సంఘ సంస్కర్తగా పూలే దంపతులందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి, ఎస్‌ఎఫ్‌ఐ మండల అధ్యక్షుడు వీరన్ననాయక్, వినయ్, అనిత, శిరీష, హరిక, అనూష పాల్గొనా ్నరు.

# ఘనంగా సావిత్రిబాయి పూలె జయంతి



<u>భువనగిరి టౌన్, జనవరి 03 ప్రభాతవార్త :</u>

భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాద్యాయురాలు సావిత్రిబాయి ఫూలె 192వ జయంతిని పురస్కరించుకుని బహుజన్ సమాజ్ పార్టీ ఆద్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అసెంబ్లీ ఇంచార్జ్ బండారు రవివర్ధన్ హాజరై సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాలకు, మహిళలకు చదువు, సంపద వంటి సమస్త హక్కులు నిరాకరింపబడిన దేశంలో, ఆనాటి సమాజపు కట్టుబాట్లను, బ్రాహ్మణవాద సంప్రదాయాలను, ఆధిపత్య వర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాద్యాయురాలిగా 1848 మే 12న దేశంలో బహుజనులకు మొట్టమొదటి పాఠశాల ప్రారంబించారన్నారు. దళితులు, స్త్రీల విద్యావ్యాప్తికి కృషి చేశారని అన్నారు. వారి జీవితకాలంలో మొత్తం 52 పాఠశాలలు నిర్మించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బట్టు రాంచంద్రయ్య, జిల్లా మహిళా కన్వీనర్లు పసనాది సంతోష, కొమ్ము సరిత, నాయకులు వడ్డెపల్లి దాసు, జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ అన్నంపట్ల బాలస్వామి, బండారు జహంగీర్, పసునాది రజిత, సలివేరు నర్సింగ్‌రావు, బర్రె నరేష్, కొమ్ము ప్రకాష్, గందమాల లింగస్వామి, సుమన్, శ్రీను, నవ్య, ప్రియ, సౌమ్య, రజిత తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో రోల్ మోడల్‌గా తెలంగాణ

## రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

*మర్రిగూడ, జనవరి 03 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో దేశానికి రోల్ మోడల్‌గా ఉందని, ఇతర రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేరు మార్చి రాష్ట్ర ప్రభుత్వాన్ని అనుసరిస్తూ అమలు చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్లు, వైద్య సిబ్బందిని కోరారు. నల్లగొండ జిల్లా మర్రిగూడ మండల కేంద్రంలో రూ. 5 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని మంగళవారం ఆయన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులలో మౌళిక వసతుల కల్పనతో పాటు డాక్టర్లను వైద్య సిబ్బందిని నియమించి బలోపేతం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు 2022, డిసెంబర్ 31న రాష్ట్ర వ్యాప్తంగా 950 మంది డాక్టర్లను కొత్తగా నియమించినట్లు తెలిపారు. అందులో నల్లగొండ జిల్లాలో వివిధ ఆసుపత్రుల్లో 42 మంది కొత్త డాక్టర్లను నియమించినట్లు, మర్రిగూడ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎనిమిది మంది డాక్టర్లను నియామకం చేసినట్లు తెలిపారు. వీరంతా జనవరి 1వ తేదీన విధుల్లో చేరినట్లు ఆయన వెల్లడించారు. డాక్టర్లను నియమించి సదుపాయాలు కల్పించి ఆసుపత్రిని ప్రారంభించినట్లు తెలిపారు. గతంలో హామీ ఇచ్చినట్లు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం నల్లగొండ, హైద్రాబాద్ వెళ్తున్న రోగులకు అంబులెన్స్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డిజిటల్ ఎక్స్ రే యంత్రాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కోరినట్లు గర్భిణీలకు స్కానింగ్ పరీక్షలు నిర్వహించేందుకు అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్‌ను, గైనిక్ డాక్టర్‌ను నియామకం చేయనున్నట్లు ప్రకటించారు. నేత్ర, డెంటల్, పీడియాట్రిక్ డాక్టర్లు ఆసుపత్రిలో సేవలు అందిస్తారన్నారు. కేటరాక్ పరీక్షలు కూడా ఆసుపత్రిలో నిర్వహిస్తారని ఆయన అన్నారు. కొత్తగా జనవరి 1న విధుల్లో చేరిన 8 మంది



డాక్టర్లను సభాముఖంగా మంత్రి పరిచయం చేశారు. నల్లగొండ జిల్లాలో 59 శాతం ప్రభుత వ్వ ఆసుపత్రులలో, 41 శాతం ప్రైవేట్ ఆసుపత్రుల్లో డెలివరీలు జరుగుతున్నాయని, రాష్ట్రంలో సరాసరి 66 శాతం ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలు పెంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖను ఆదేశించారు. జిల్లాలో 60 శాతం సిజేరియన్ ఆపరేషన్లు జరుగుతున్నట్లు, సిజేరియన్‌లుఎ తగ్గించి సాధారణ ప్రసవాలు చేసేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు. సిజేరియన్‌ల వలన తల్లీ, బిడ్డల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని, ఇన్‌ఫెక్షన్లు, రక్తస్రావం, ఇతర ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. పుట్టిన బిడ్డకు మొదటి గంటలోనే తల్లిపాలు తాపిస్తున్నారన్నారు. తల్లిపాలు అమృతంతో సమానమని, తల్లిపాలు తాగిన బిడ్డలు ఆరోగ్యవంతమైన భావిపౌరులుగా పెరుగుతారన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజల ఆకాంక్షలు ఒక్కొక్కటిగా నెరవేరుతున్నాయన్నారు. నల్లగొండలో బత్తాయి మార్కెట్, నకిరేకల్‌లో నిమ్మ మార్కెట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ, సంకల్పంతో నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేసినట్లు, అన్ని సౌకర్యాలు కల్పించి వైద్య సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. టిఫా స్కానింగ్ యంత్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి గర్భిణీకి నాలుగు సార్లు ఎఎన్‌సి చెకప్ చేయాలనా న్నరు. ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలు జరిగితే కెసిఆర్ కిట్ అందిసు _్తన్నట్లు తెలిపారు. త్వరలోనే కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ అందించనున్నట్లు తెలిపారు. బిపి, షుగర్ కిట్‌లు వైద్య సిబ్బంది పంపిణీ చేయాలన్నారు. మునుగోడు ఎన్నికల సందర్భంగా చెప్పిన విధంగా మర్రిగూడ గ్రామంలో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి రూ. 50 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ముస్లింలకు ఖబరస్తాన్‌కు పోచే దారి ఏర్పాటు సమస్య పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. సగంలో నిర్మాణం ఆగిపోయిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. లూజ్‌పోల్స్, మిడిల్ పోల్‌లు, రెండు ట్రాన్స్‌ఫార మ్‌ర్‌ల ఏర్పాటు సమస్యను పరిష్కరించాలని విద్యుత్‌శాఖ ఎస్ఈని ఆదేశించారు. కొన్ని మిగిలిన పెన్షన్‌లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. శివన్నగూడెం, లక్ష్మణాపురం, చర్లగూడెం ప్రాజెక్టు నిర్వాసితులకు ప్లాట్‌లను గుర్తించినట్లు, రిజర్వాయర్ పరిధిలో సమస్యలు పరిష్కరించేందుకు నాలుగు రోజుల్లో ఆర్థికశాఖ, ఇరిగేషన్ శాఖ అధికారులతో హైద్రాబాద్‌లో సమావేశం ఏర్పాటు చేసి చర్చించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల పట్ల ప్రజలకు విశ్వాసం పెరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సరిహద్దు



రాష్ట్రాల నుండి ప్రజలు, దేశం నుండి రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు వైద్యం కోసం వస్తున్నారని ఆయన అన్నారు. గతంలో గుండె సంబంధిత సమస్యకు తమిళనాడుకు వెళ్లే వారన్నారు. సిఎం కెసిఆర్ వైద్య రంగంలో తీసుకువచ్చిన నిర్ణయాలు, మార్పుల కారణంగా ప్రజలకు వైద్యరంగంపై నమ్మకం పెరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో లివర్, కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులకు అత్యాధునిక వైద్య సౌకర్యాలు అందుబాటులోకి వచ్చినట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఏ రాష్ట్రంలో కూడా లేవన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎంపి బడుగుల లింగయ్యయాదవ్, జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, వైద్య విధాన కమీషనర్ డాక్టర్ అజయ్‌కుమార్, జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా, డాక్టర్ రాజేష్, ఎంపిపి మెండు మోహన్‌రెడి , జడ్పీటీసి పాశం సురేందర్‌రెడ్డి, సర్పంచ్ నల్ల యాదయ్యగౌడ్, మునగాల వెంకటేశ్వరరావు, కొల్కులపల్లి యాదయ, బచ్చు రామకృష్ణ, అనంతురాజు గౌడ్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. దేవరకొండ డిఎస్పీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నాంపల్లి సిఐ విఠల్‌రెడ్డి, మర్రిగూడ ఎస్ఐ సైదబాబు సమక్షంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ముందుగా మంత్రులను స్థానిక ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు శాలువాలు, పూలబొకేలతో ఘనంగా సన్మానించారు.

# ప్రత్యేక అవసరాల కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ పమేలా సత్పతి

*చౌటుప్పల్, జనవరి 3 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని ప్రభుత్వ ఆస ్పత్రి కాంపౌండ్‌లో గల ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ దీపక్ తివారీలు సందర్శించారు. పిల్లలకు అందిస్తున్న భోజనం, వైద్యం, ఫిజియోథెరఫీ సేవలను డా॥కాటం రాజు, డా॥రమేష్‌లను అడిగి తెలుసుకున్నారు. ఫిజియోథెరపీ పరికరాలు ఇంకా అవసరం ఉంటే తమకు తెలపాలని కలెక్టర్ సూచించారు. అదే విధంగా పాలియేటీవ్ సెంటర్‌ను సందర్శించారు. అక్కడ క్యాన్సర్, పెరాలసిస్ వ్యాధి గ్రస్తులకు అందిస్తున్న సేవలను తెలుసుకున్నారు. రోగులతో ముచ్చటించి వారి సమస్యలను తెలుసుకున్నారు. మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ పల్‌రెడ్డి శ్యామ్‌సుందర్‌రెడ్డి, డా॥ కాటం రాజు, ఆర్ఐ కొప్పుల సుధాకర్‌రావు, వైద్యులు తదితరులున్నారు.



# గొల్ల కురుమల సమస్యలు పరిష్కరించాలి

## ....మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసిన యాదవసంఘం నాయకులు



*తిప్పర్తి,3జనవరి,ప్రభాతవార్త:*

నియోజకవర్గంలోని గొల్లకురుమలకు గొర్రెల పంపిణికి సంబందించిన అకౌంట్ ఫ్రీజింగ్ చేయడంతో వారు అందుకు సంబందిచిన డబ్బులు, తమ సొంత డబ్బులు తీసుకోలేక పోతున్నారని ఈసమస్య వెంటనే పరిష్కరించాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను యాదవసంఘం నాయకులు కోరారు.తెలంగాణ రాష్ట్ర పశుసంవర్థక, సినీఫోటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మంగళవారం నల్లగొండ జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు మేకల యాదన్నయాదవ్ ఆధ్వర్యంలో యాదవసంఘం నాయకులు కలిసి తమ సమస్యలు తెలిపారు.అదేవిదంగా అర్హులైనవారికి గొర్రెలు పంపిణి చేసి, పెండింగ్‌లో ఉన్న యూనిట్లను మొంజూరు చేసి యాదవులకు అందించాల్సి గొర్రెలను అందజేయాలని మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు వారు తెలిపారు.అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని ఆ సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్, ఈడుగుల ఐలయ్య యాదవ్, నల్లబెట్టి పురుషోత్తం యాదవ్, సల్ల సైదులుయాదవ్, కనగల్ మండల అధ్యక్షుడు జెట్టి శ్యామ్, సుకరబోయిన సత్యనారాయణ, వల్లా వంశికృష్ణయాదవ్‌లు పాల్గొన్నారు.

# సావిత్రిభాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

## - జిల్లా విద్యాశాఖాధికారి అశోక్

*నేరేడుచర్లటౌన్ జనవరి 03 ప్రభాతవార్త*

భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలేను ఉపాధ్యాయులందరు ఆదర్శంగా తీసుకోవాలని సూర్యపేట జిల్లా విద్యా శాఖాధికారి కె.అశోక్ అనా ్నరు. మంగళవారం నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టిఎస్‌యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సావిత్రిభాయిపూలే 192వ జయంతి ఉత్స వాలలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సందర్భంగా మాట్లాడుతూ సంఘ సంస్కర్త, స్త్రీల హక్కుల కోసం పోరాడి స్త్రీ జనోద్ధరణకు చేసిన సేవలు మరువ లేమన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి ఎస్. అనిల్‌కుమార్, మండల విదా ్యధికారి టి.చత్రునాయక్, మండల నోడల్ ఆఫీసర్ కె.సైదానాయక్, ప్రధానోపాధ్యాయులు ఎల్. శ్రీనివాసరావు, ఉపాధా ్యయులు పరమేశం, అక్కయ ్యబాబు, మాధవి, నజీదా బేగం, నర్సి ంహారావు,రా ఘవరెడ్డి, వెంకటేశ్వరరావు, సైదులునాయక్, ఎల్ల య ్య, వెంకటేశ్వరు ్ల, జైహింద్, విజయశేఖర్, పలువురు ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

